

నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం
3 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# 15 లక్షల మందితో 'సిద్ధం' ముగింపు సభ

## మేదరమిట్ల వద్ద 10న జరిగే సభను విజయవంతం చేయాలి

### మీడియాతో రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మేదరమెట్ల వద్ద 15 లక్షల మందితో ఈనెల 10న సిద్ధం ముగింపు సభను నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి తెలిపారు. ఒంగోలులోని కెబీ రెస్టారెంట్‌లో శనివారం నాడు సిద్ధం సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సిద్ధం పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే ప్రచారం పాటను కూడా విడుదల చేశారు. అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సిద్ధం సభలకు ముందు, సిద్ధం సభల అనంతరం నిర్వహించిన సర్వేలు వైఎస్సార్‌సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగినట్లు పేర్కొన్నాయని తెలిపారు. సిద్ధం సభలకు ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే ఎన్నికల్లో 175కి 175 అసెంబ్లీ సీట్లు, 25కి 25 పార్లమెంటు సీట్లు గెలుస్తామని నమ్మకం మరింత బలపడుతోందని అన్నారు. ఈనెల 10న బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్ల వద్ద చివరిది నాల్గవ సిద్ధం మహా సభ జరగనుందని, ఈ సభకు తిరుపతి,





నెల్లూరు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాల పరిధిలోని మొత్తం 43 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 15 లక్షల మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభకు హాజరైన వారికి భోజనం, తాగునీరు, మజ్జిగ, పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు బీమిలి, ఏలూరు, రాప్తాడు సిద్ధం సభలకు ఒకదానికి మించి మరో సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారని వివరించారు. గడిచిన నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో ప్రజలకు ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఏమి చేశామన్న దానిపై ముఖ్యమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారని అలాగే రానున్న 5 సంవత్సారాల్లో ప్రజలకు మరింత మంచి పాలన ఏ విధంగా అందిస్తామన్న దానిపై, మేనిఫెస్టోలో ఏఏ అంశాలు పొందుపరుస్తున్నారన్న విషయాలను సభలో సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారని అన్నారు. మేనిఫెస్టో మిగతా 3లో

## 7, 8, 10 తేదీల్లో శంఖారావం

### రోజుకు మూడు నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటన

### ఏరాట్లలో నిమగ్నమైన నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు

సూర్యప్రతినిధి, ఒంగోలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన శంఖారావం ఈనెల 7, 8,10 తేదీల్లో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్నారు. 7న పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో, 8న దర్శి, ఒంగోలు, కొండెపి నియోజకవర్గాల్లో, 10న కనిగిరి, కందుకూరు నియోజవర్గాల్లో జరగనున్నాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను చైతన్యపరచి వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నారా లోకేష్ ఈ శంఖారావం కార్యక్రమాన్ని చేపట్టారు. శంఖారావం విజయవంతానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# ప్రజలంతా మేల్కోవాలి: ఎమ్మెల్యే ఏలూరి

### తెలుగుదేశం పార్టీకి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలి

### వివేకా హత్య కేసులో జగన్‌రెడ్డిపై విచారణ చేపట్టాలి

### ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో భారీ చేరికలు, యువత సంఘీభావం

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: భవితరాల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం అవశ్యమని, ప్రజలంతా ఏకతాటి పైకి వచ్చి మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు



ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మిగతా 3లో

# వ్యాపారాలు, పరిశ్రమలపై ఉక్కుపాదం, వేధింపులు

### ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా అధికార దుర్వినియోగం

### వ్యాపారులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

### వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి భరోసా

### వ్యాపారులను పీల్చి పిప్పి చేసిన కరోనా జగన్: డూండీ రాకేష్

పర్చూరు, మేజర్‌న్యూస్: సీఎం జగన్ అరాచక విధ్వంస పాలనలో వేధింపులతో వ్యాపార వర్గాలు, పరిశ్రమలను సర్వ నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశం పార్లమెంట్ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు అసమర్థ నిర్ణయాలతో, రాజకీయ వేధింపులతో వ్యాపార రంగం కుప్పకూలిందన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం పన్నుల భారం వేస్తూ పరిశ్రమలను మూత దిశగా వేధింపులకు గురిచేసిందన్నారు. రాష్ట్రంలో అనేక మిగతా 3లో




# సైకో జగన్‌రెడ్డిని సాగనంపుదాం

### చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

### సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు

### 16వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: సైకోను సాగనంపుదాం, చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని 16వ డివిజన్‌లోని ఆరవకాలనీలో జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు మిగతా 3లో







## 8న 'శంఖారావం' సభను విజయవంతం చేయాలి

### తెదేపా, జనసేన శ్రేణులు తరలిరావాలి

### కూటమి అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం

### ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య పిలుపు

## నరేంద్ర వర్మ తో బాపట్ల రోటరీ క్లబ్ సభ్యుల ఆత్మీయ సంఘీభావం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల సభ్యులు, తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్, ఇటీవల ప్రకటించిన జాబితాలో బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీల అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మను వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువా తో సన్మానించిన రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు రావూరు వీరరాఘవయ్య, కార్యదర్శి కోళ్ళపూడి ఉపేంద్ర గుప్తా.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు జిట్టా శ్రీనివాసరావు, ఏలూరు హరిబాబు, బుర్లే రామ సుబ్బారావు, బూర్లె లక్ష్మయ్య, తటవర్తి సుబ్బారావు, తాళ్లూరి మల్లికార్జునరావు, ఎస్ రమేష్ బాబు, బొమ్మిశెట్టి శివ రామకృష్ణ, కోళ్ళపూడి సురేష్ పాల్గొని అభినందనలు తెలిపారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ గా శ్రీకాంత్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రసన్నం చేసుకున్నానంతరం బాపట్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలను చేపట్టిన బీ.శ్రీకాంత్, ఆయనతోపాటు మున్సిపల్ డి.ఈ ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ ను స్వాగతించిన పలువురు అధికారులు,నాయకులు,సిబ్బంది. ఈ సందర్భంగా బొజ్జ శ్రీకాంత్ మాట్లాడుతూ బాపట్ల పురపాలక సంఘం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

## నిలువెత్తు నిరాడంబర మహాత్ముడు వెంకయ్య స్వామి: బండ్రెడ్డి రజిని



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మద్దిబోయినవారిపాలెం పాండురంగపురం రోడ్డు నందు అవధూత భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి గుడిలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో స్వామివారి జీవిత చరిత్ర భక్తులకు వివరించి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.మహిళా అధ్యక్షురాలు రజిని ముత్తయిదువులకు పండు తాంబూలం,తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నో యాక్సిడెంట్ డే నిర్వహించిన జిల్లా పోలీస్



బాపట్ల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా ప్రజలకు సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో నో యాక్సిడెంట్ డే లో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి, వాహన చోదకులకు, ప్రయాణికులకు రహదారి భద్రత నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.

# అందుబాటులోకి ఏపీ యమ్.యస్.యమ్. ఈ వన్ అనే ఏకీకృత పోర్టల్




బాపట్ల, మేజర్‌న్యూస్: యమ్. యస్. యమ్. ఈ ల పని తీరును మెరుగుపరచడం మరియు అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే స్కీమును ప్రకటించింది. మన రాష్ట్రంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ 14/02/2024 న ర్యాంప్ స్కీమ్ ప్రారంభించి ఏపీ యమ్. యస్.యమ్.ఈ వన్ అనే ఏకీకృత పోర్టల్ ను కూడా ప్రారంభించారు. ర్యాంప్ లోని ఒక అంశమైన యమ్. యస్. యమ్.ఈ ల ఫార్మలైజేషన్ లో భాగంగా రాష్ట్రంలోని అన్ని యమ్. యస్.యమ్. ఈ లను సర్వే చేయడం కోసం ప్రభుత్వం, పరిశ్రమల శాఖ ద్వా రా జీవో ఎం. ఎస్ నెంబర్ : 24,తేదీ 23/02/2024 న జారీ చేసింది. ఈ సర్వే ద్వారా తయారీ, సేవ మరియు వాణిజ్య రంగాలలోని యమ్.యస్.యమ్.ఈ లను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ ఫామ్ లోనికి తీసుకువచ్చి ఏపీయమ్. యస్.యమ్.ఈ వన్ పోర్టల్ కు అను సంధానించడం జరుగుతుంది. తయారీ, సేవ మరియు వాణిజ్య లైసె న్స్ క్రింద ఈ జిల్లాలో దాదాపుగా 50,286 యూనిట్లు విద్యుత్ కనెక్షన్ లు, ఉదయం రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు కాబడినవి. వీటిని అన్నింటిని కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు పట్టణ ప్రాంతాల లో వార్డ్ అమెనిటీ సెక్రటరీస్ 01/03/ 2024 నుంచి 20/03/2024 వరకు సర్వే నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో ఈ సర్వే పర్యవేక్షించ బడును. ఎంపీడీవోలు, మున్సిపల్ కమి షనర్లు ఈ సర్వే పురోగతిని జిల్లా పరిశ్ర మల అధికారి వారికి నివేదిస్తారు.కావున య మ్.యస్. యమ్.ఈ అసోసియే షన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు, సర్వే టీమ్ కు సహ కరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయ వంతం చేయవలసినదిగా అధికారి వై.రామకృష్ణ కోరారు.

# బిఇసి, పెగాసిస్టమ్స్ మధ్య కుదుర్చుకున్న ఒప్పందం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, పెగాసిస్టమ్స్ మధ్య నిన్న అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమమునకు పెగా సిస్టం డైరెక్టర్ శారదా సేతుపతి, టాలెంట్ స్ప్రింట్ మేనేజర్ గిరిధర్ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు ,ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహన్, గెల్లి దిలీప్ జాయింట్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నజీర్ షేక్, కళాశాల శిక్షణ మరియు ప్రాంగణ ఎంపికలు అధికారి యు రఘువరన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెగాసిస్టమ్స్ డైరెక్టర్ శారదా సేతుపతి మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలో 20 కళాశాలలు మాత్రమే పెగాసిస్టమ్స్ తో ఒప్పందం కుదుర్చుకోగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఇందులో ఒకటిగా ఉన్నందుకు గాను తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలానే టాలెంట్ స్ప్రింట్ అధికారి గిరిధర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన విద్యార్థులకు బహుళజాతి కంపెనీలలో ఎక్కువ వేతనమిచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులందరికీ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నజీర్ షేక్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన విద్యార్థినీ, విద్యార్థులకు తమ నైపుణ్యాభివృద్ధిని పెంచుకోవడానికి, ఉద్యోగ సాధనకు ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి యు రఘువరన్ మాట్లాడుతూ అవగాహన ఒప్పందం వలన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని హర్ష భావం వ్యక్తం చేశారు.

## మాజీ సైనికుడుకు నివాళులర్పించిన తాండ్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం హైదరపేట గ్రామానికి చెందిన విశ్రాంత సైనికుడు కాండ్రు కిరణ్ కుమార్ గత రాత్రి సత్యవతి పేట దగ్గర జాతీయ రహదారి పై జరిగిన యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోవటం చాలా బాధాకరం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబ శివరావు తెలియజేశారు.మరణించిన విశ్రాంత సైనికునీ పార్థివ దేహం పై మాజీ సైనికుల తో కలిసి మువ్వన్నెల జెండాను కప్పి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.మాజీ సైనికుడు స్వర్గీయ కాండ్రు కిరణ్ కుమార్ కు జోహార్లు అర్పించి భారత మాతకు జేజేలు పలికారు. మరణించిన విశ్రాంత సైని కుడు కిరణ్ కుమార్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల యూనియన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు మేకా కొండల రావు, బొడ్డు రమేష్, డి వెంకటేశ్వర్లు, రుఖ్మధర రావు, బొలగాని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ప్రసాద్, జీడుగు శ్రీని వాస రావు, సుబేదర్ మేజర్ శ్రీనివా సరావు, వసంత రావు, నాగి రెడ్డి, పోతు రాజు రెడ్డి, తండవయ్య, కొకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని రెవిన్యూ డివిజన్ అధికారిణి హేలా షారోన్ అన్నారు.రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.డి.ఓ.మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి నోటిఫికేషన్ పూర్తయ్యే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరోఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగే రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లం ఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల విధులు నిష్పక్ష పాతంగా నిర్వహించాలన్నారు. తక్కువ ఓట్లు పోలయ్యే ప్రాంతాల్లో ఓటు వినియోగంపై అవగా హన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పర్చాలన్నారు. 80 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటుహక్కు వినియోగించుకునే అవ కాశం ఉందని వారికి చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నా రని యువత, ప్రజలు సివిజిల్ యాప్లో అప్లోడ్ చేస్తే బాధ్యులపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞా నంపై అధికారులు పట్టు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన చట్టాల పై ఆన్లైన్ శిక్షణా తరగతులు



బాపట్ల, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కొత్త చట్టాల గురించి తిరపతి పోలీస్ శిక్షణ కళాశాల వారు గత నెల ఫిబ్రవరి 26వ తేది నుండి మార్చి 2 శనివారం వరకు ప్రతి రోజు రెండు గంటలు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్లో వర్చువల్ తరగతులు ఏర్పరిచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల సబ్ డివిజన్, జిల్లా ఇతర విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ తరగతులకు హాజరయ్యారు. ఇటీవల భారతీయ శిక్షా స్మృతి 1860, నేర విచారణ ప్రక్రియ స్మృతి 1973, భారతీయ సాక్షాధార చట్టం 1872 లను భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి వాటి స్థానాలలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అను నూతన చట్టాలను భారత ప్రభుత్వం రూపొందించడం జరిగింది. నూతన చట్టాలు జులై 1వ తేది నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో, నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి కె.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు, ట్రైనింగ్ ఐజి పి.వెంకటరామి రెడ్డి ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని పోలీస్ శిక్షణ కళాశాలల అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు. దీనిలో భాగంగా తిరపతి పోలీస్ శిక్షణ కళాశాల వారు చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్లో వర్చువల్ తరగతులు నిర్వహించినారు. మొదటి దశ శిక్షణలో మొత్తం 6 జిల్లాల నుండి సుమారు 2,900 మంది తమ తమ పోలీసు స్టేషన్ లు, అధికార కార్యాలయాల నుండే హాజరై నూతన చట్టాల గురించి తెలుసుకున్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మొదటి దశ శిక్షణలో బాపట్ల జిల్లా నుండి బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని ఇతర విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది మొత్తం సుమారు 345 మంది హాజరైనారు. మార్చి నెల 11 వ తేది నుండి 16వ తేది వరకు జరగనున్న రెండవ దశ శిక్షణలో రేపల్లె, చీరాల సబ్ డివిజన్ లలోని పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరుకానున్నారు.

# ప్రజలంతా మేల్కోవాలి: ఎమ్మెల్యే ఏలూరి





**మొదటి పేజీ తరువాయి** ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందన్నారు. అభివృద్ధిలో పరుగులు తీయాల్సిన రాష్ట్రం అచేతన స్థితిలో ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రభాగాన ఉంటే నేడు అదమస్థితిలో ఉందన్నారు. రాష్ట్రం మళ్ళీ గాడిలో పడాలంటే విజనరీ అనుభవం ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించాల్సిన సమయం రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గత నాలుగున్నరఏళ్ళుగా అరాచకం విధ్వంసం దోపిడీ తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రజలందరూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు యువత స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**జగన్‌పై విచారణ జరపాలి**

మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందని ఆరోపించారు. గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని జగన్‌రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని ప్రశ్నించారు. సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు. పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు.. హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు. హత్యా రాజకీయాలకు.. అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం, వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి... అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అని పేర్కొన్నారు. సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందని, వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు. కావున సునీతమ్మ న్యాయపోరాటానికి 5కోట్ల మంది పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలన్నారు. మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్‌రెడ్డిని ఓడించాలన్నారు.

**తెలుగుదేశంలోకి ఊపందుకున్న వలసల పర్వం**

పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం ఊపందుకుంది. చిన్నగంజాం మండలం పెద్దగంజాం పల్లెపాలెం చెందిన 30 మంది యువకులు వీర్రాజు, గోపి, గోవర్ధన్, నాగ శ్రీను,కళ్యాణ్, సాంబశివరావు, కొత్తబాబు, సాయి, నాగరాజు, మురళీ, స్వాములు, శివ, కార్తీక్, గోపి, సురేష్, లక్ష్మీనారాయణ, యేసు నాథం, ప్రసాద్, గోపిరాజు శ్రీను, నాయకులు ఆసోది సుబ్బారెడ్డి, గొల్లపోతు వెంకటేశ్వర్లు,దండుప్రోలు తిరుపతి రావుల ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో చేరారు, కట్టావారిపాలెంకు చెందిన యువకులు మల్లికార్జున, రాజు, గోపిరాజు, సాయినాథ్, శివ నాగు, గోవర్ధన్, వెంకటరమణ, నాగరాజు, రామ కృష్ణ, నరసింహారావు, సాయికుమార్, పోలయ్య, పెద్ద పోలయ్య, శ్రీరామ్, గోవింద్, ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన గుడిపూడి అశోక్, గుడిపూడి మోషేక్, చిరుమళ్ళ నాని, నూతలపాటి ఏసోబు, మద్ది వంశీకృష్ణ, మార్టూరుకు చెందిన నేతాజీ నగర్ కు చెందిన నాగండ్ల తిరుమల, అద్దేటి అనిల్ ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ఏలూరి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సైకో జగన్‌రెడ్డిని సాగనంపుదాం



**మొదటి పేజీ తరువాయి** బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, పి. వెంకటేశ్వరెడ్డి, 16వ డివిజన్ అధ్యక్షులు ఉంగరాల రావణయ్య, గొల్లగమూడి వెంకటేశ్వర్లు, మాదాసు చంద్ర, రాపూరి శ్రీను, కోడియన్ ఏకాంబరం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయానికి నిధులు కేటాయించాలి

## ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్‌కు రాయపాటి జగధీష్ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నిధులు కేటాయించాలని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డికి రాయపాటి జగధీష్ కోరారు. శనివారం తాడేపల్లి ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిని అందజేశారు. పీజీ క్లాసుల్లో డిపార్ట్మెంట్లు వారిగా ప్రొఫెసర్లను నియమించాలని, నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులు వెంటనే విడుదల చేయాలని కోరారు. విశ్వవిద్యాలయానికి హాస్టల్స్ ఏర్పాటుచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని రాయపాటి జగదీష్ కోరారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రకేసరి విశ్వవిద్యానికి నిధులు ఏర్పాటుకు ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖకి పంపించామని, ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులు కూడా త్వరలో రిలీజ్ చేస్తామని, యూనివర్సిటీకి అన్ని విధాల నిధులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అధ్యక్షులు కృష్ణ, సూర్య ప్రకాష్, గణేష్, సతీష్ పాల్గొన్నారు.

# గిరిజన మత్స్యకార సంఘంలో యానాదులకు సభ్యత్వం ఏర్పాటు చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: గిరిజన మత్స్యకార సంఘంలో యానాదులకు సభ్యత్వం ఏర్పాటుచేయాలని యానాది సంఘాల మహా కూటమి డిమాండ్ చేసింది. ఒంగోలులోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోపాడు ముచ్చపాద గిరిజన మత్స్యకార సహకార సంఘంలో మోపాడు రిజర్వాయర్, 7 చెరువులు ఉన్నాయని, అందులో 40 మంది మాత్రమే సభ్యులు ఉండగ వీరిలో 17 మంది మాత్రమే యానాదులు ఉన్నారని, ఎక్కువ శాతం గిరిజనేతరులు ఉండటం అన్యాయమన్నారు. యానాదుల ప్రధాన వృత్తి చేపల వేట చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్న యానాదులకు స్కిల్ టెస్టులు జరిపి లైసెన్సులు మంజూరు చేయాలని, జిల్లా కలెక్టర్, హై కోర్టు న్యాయ స్థానాలు ఆదేశాలు జారిచేసినప్పటికీ, వాటిని అమలు జరపకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా మత్స్యశాఖాధికారులు మాన్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే యానాది సంఘాలను మహా కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెదఎత్తున ఉద్యమ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీయ్య, రావూరి శ్రీనివాసులు, చలంచర్లప్రసాద్, జయేంద్ర, కనకయ్య, రావూరి చంద్రమౌళి, సవరం రాజేష్, సుజాత, సవరం రమేష్, తదితరులు ఉన్నారు.

# వ్యాపారాలు, పరిశ్రమలపై ఉక్కుపాదం, వేధింపులు

**మొదటి పేజీ తరువాయి** పరిశ్రమలు పక్క రాష్ట్రలకు తరలి వెళ్లాయని, దీంతో యువత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. వ్యాపారులపై వేధింపులు దాడులకు గురిచేస్తూ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీశారని మండిపడ్డారు. పదిమందికి ఉపాధి కల్పిస్తున్న వ్యాపారాలను దొంగల్లా చిత్రీకరించి ఇబ్బందులు గురి చేస్తున్నారని విమర్శించారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా అడ్డుకుంటూ... వాట్ ఆర్ యు ఇవ్వాలని బెదిరిస్తూ రకరకాల టాక్స్ లు వేస్తూ అధికార పార్టీ నేతలు అక్రమ సంపాదనకు తెరలేపారని ఆరోపించారు. అన్ని అనుమతులు ఉన్న గ్రానైట్ వ్యాపారాలను సైతం అక్రమంగా దాడులు చేస్తూ... ప్రశ్నించిన గొంతులను నొక్కుతూ అధికార దుర్విని పాల్పడుతూ కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని మండిపడ్డారు. నియోజకవర్గంలో నాలుగు నెలలుగా వ్యాపారులు ఇబ్బందులకు గురిచేస్తూ అభద్రత భావంలోకి నెట్టారన్నారు. ప్రజలు స్వతంత్రంగా ధర్మంగా వ్యాపారం చేసుకునేందుకు రానున్న ప్రభుత్వంలో అవకాశం కల్పిస్తామన్నారు. వ్యాపారులు అనేక రకాల వ్యాపారాలు చేసే వారిని కానీ ఈ ప్రభుత్వంలో అన్ని వ్యాపారాలను ప్రభుత్వమే నిర్వహించి వ్యాపారులకు పొట్టకొట్టిందన్నారు. వైసిపి పాలనలో ప్రజలతోపాటు వ్యాపారుల సైతం ఇబ్బందులకు పడ్డారని రానున్న 40 రోజుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలందరికీ మంచిరోజులు వస్తాయన్నారు.




**కరోనా జగన్ వ్యాపారులను పీల్చి పిప్పిచేశారు: డూండీ రాకేష్**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి వ్యాపారులను తీవ్ర వేధింపులకు గురి చేశారని మళ్ళీ కరోనా వ్యాపారులను పీల్చిపిప్పి చేసిందని వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్ అన్నారు. అధికార పార్టీ ప్రతిపక్షంపై రాజకీయ వేధింపులకు పాల్పడిందని, వైసీపీ నేతలు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు సాగిస్తే ప్రతిపక్ష నాయకులను మాత్రం వ్యాపారాలు చేయకుండా అధికారంలో ఉపయోగించి దాడులకు పాల్పడిందన్నారు. జె టాక్స్‌తో వ్యాపారులను నానా ఇబ్బందులకు గురిచేశాడని మండిపడ్డారు. గ్రానైట్ కోల్డ్‌స్టోరేజ్ సినిమా థియేటర్స్ ఫెర్టిలైజర్స్ ఆక్వా పరిశ్రమల సైతం అధికార పార్టీ నేతలు వదల లేదన్నారు. కిరాణం షాపు బోర్డులు, చెత్త పన్ను సైతం వేసి వేధింపులకు పాల్పడ్డారన్నారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం టాక్స్‌ల రూపంలో అధిక వసూళ్లకు పాల్పడుతూ మూసివేత దిశగా అడుగులు వేసేలా వేధింపులు గురిచేసిందన్నారు. వ్యాపారుల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలని గత రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే ఏలూరి సలహా ఇచ్చారని గుర్తు చేశారు. వైసిపి పాలనలో వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి, రాకేష్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలేరు రామకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపాకా ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీరామ సుబ్బారావు, వేణుబాబు, పార్లమెంట్ నాయకులు గుర్రం శ్రీను, పోలిశెట్టి శ్రీకాంత్, మోటమర్రి రామ సుబ్బారావు, రామాంజనేయులు, శ్రీనివాసరావు, సుబ్బారావు, కన్నెగంటి శ్రీనివాసరావు, రాయిని ఆత్మ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# 15 లక్షల మందితో 'సిద్ధం' ముగింపు సభ

**మొదటి పేజీ తరువాయి** తయారవుతోందని త్వరలో విడుదల చేస్తారని అన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తారని అన్నారు. చివరి సిద్ధం మహా సభ ముగిసిన అనంతరం ఎన్నికల పర్వం మెదలవుతుంది. మార్చి 13, 14 తేదీల్లో ఎన్నికల ప్రకటన రానున్నట్టు భావిస్తున్నామని అన్నారు. సిద్ధం సభ 100 ఎకరాల స్థలంలో నిర్వహిస్తున్ననట్లు అవసరమైతే పక్కనున్న మరో 100ఎకరాలు కూడా వినియోగించుకుంటామని అన్నారు. సిద్ధం మహాసభ అనంతరం వీలైనన్ని నియోజకవర్గాలు కవర్ చేసే విధంగా ఎన్నికల ప్రచార సభలు నిర్వహిస్తామనన్నారు. అంతకుముందు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 43 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకులకు మేదరమెట్ల సిద్ధం సభకు సన్నాహక సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు. 15లక్షల మంది హాజరుకానున్న సభలో ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకుల అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తనపై నమ్మకంతో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అంతకు ముందు నెల్లూరు, ఒంగోలు జిల్లాల పార్టీ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మంత్రి మేరుగు నాగార్జున, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్‌రావు తదితరులు సభలో పాల్గొన్న వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, కాకాని గోవర్ధనరెడ్డి, అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, లోక్‌సభ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, గురుమూర్తి, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, విజయనగరం జెడ్పి ఛైర్మన్ మజ్జీ శ్రీనివాసరావు, తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.
1470/2023-24 నుండి 1550/2023-24 వరకు, తేది : 02-03-2024

| | | టెండర్ నోటీస్ నెం. 1470/2023-24 నుండి 1532/2023-24 వరకు | టెండర్ నోటీస్ నెం. 1533/2023-24 నుండి 1550/2023-24 వరకు |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 63 | 18 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ. 986.84 లక్షలు | రూ. 562.88 లక్షలు |
| 3. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది. | 04-03-2024 సాయంత్రం 4 గం॥ నుండి | 04-02-2024 సాయంత్రం 4 గం॥ నుండి |
| 4. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది | 12-3-2024 సాయంత్రం 4.00 గం.ల వరకు | 18-3-2024 సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| 5. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము | 12-3-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | 18-3-2024 సాయంత్రం 4.15 గం॥ల వరకు |
| 6. | టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | | 18-3-2024 సాయంత్రం 4.30 గం॥లకు |
| 7. | ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 12-3-2024 సాయంత్రం 4.30 గం.ల వరకు | 18-3-2024 సాయంత్రం 4.45 గం॥లకు |

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

## నేడే గూడవల్లి లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని గూడవల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల దగ్గర నుండి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా మల్లాది రామకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న రాక్షస పరిపాలన గురించి ప్రజలకు తెలిపేందుకు, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించేందుకు బాబు షూటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆర్‌బీకేల వద్ద పంట నమోదు జాబితా ప్రదర్శన



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు పంట నమోదు జాబితా రైతుల పరిశీలన నిమిత్తం ప్రదర్శించామని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు చెప్పారు. శనివారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి ఆర్‌బీకే వద్ద పంట నమోదు వివరాలు ప్రదర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ పేర్లలో ఏవైనా లోపాలుంటే ఈ నెల 5వ తేదీలోపు ఆయా ఆర్‌బీకేలలో వున్న వ్యవసాయ సహాయకుల దృష్టికి తీసుకువచ్చి సరిచేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్, గ్రామ సర్పంచ్ చందోలు దేవదాసు, ఉప సర్పంచ్ నల్లూరి రత్నబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. లీలవీరవరప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందజేసిన వేగేశన



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన 3 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ శనివారం ఆర్థిక సాయం అందించారు. కర్లపాలెం గౌడపాలెంకు చెందిన కాటూరి వెంకటేశ్వర్లు, పాతనందయపాలెంకు చెందిన కోకి వీరారెడ్డి, పిట్టు గోపిరెడ్డి గృహాలు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి కాలిపోయాయి. ఒక్కో కుటుంబంకు 10 వేలు చప్పున 3 కుటుంబాల వారికి 30 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఉగ్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మోటుపల్లి గ్రామానికి సంబంధించి టీడీపీ నాయకుడు ముక్కు వెంకట నారాయణ రెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఉగ్ర, సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి ఆశయం: మోపిదేవి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎంపీ మోపిదేవి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో శనివారం కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పరిపాలన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన వ్యవసాయ అనుబంధ పరికరాలను, అందించటం జరిగిందన్నారు. వ్యవసాయంలో వస్తున్న ఆధునిక మార్పులను గ్రామీణ ప్రాంతా రైతులకు వివరించి అధిక దిగుబడును సాధించేందుకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలలో ఉన్న నిపుణులైన వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు అందిస్తున్నారని చెప్పారు. వ్యవసాయంలో మెలకువలను తెలియజేసీ లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులు తెలియజేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతు బాంధవుడుగా పేరు పొందారని తెలిపారు. రైతులు బాగుంటే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందనే ఆశయంతో రైతుల అవసరాలకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలు గిడ్డంగులు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలతో గిడ్డం గులను కూడా పునర్నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అభ్యర్థి చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు,వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ దేవగిరి సాంబశివరావు, మున్సి పల్ చైర్ పర్సన్ కట్ట మంగ, మార్కెట్ యార్డ్ పాలక మండల సభ్యులు సిబ్బంది వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూరు శాతం కాపు ఓట్లు జనసేనకే: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కాపు సామాజిక వర్గానికి చెందిన ఓట్లు నూరు శాతం జనసేన వైపే మొగ్గు చూపుతారని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు అన్నారు.శనివారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మీద కొంత మంది కాపు నాయకుల ముసుగులో,కాపు ద్రోహి జగన్ తో చేతులు కలిపి అసత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని వేల్పూరి అన్నారు.గత 50 సంవత్సరాల నుండి కేవలం ఒక్క పార్లమెంటు స్థానం కోసం,ఒక్క శాసనసభ స్థానం కోసం కొందరు పెద్దలు కులాన్ని తాకట్టు పెట్టారన్నారు.జనసేన అందరి పార్టీ.రాజకీయ పార్టీలకు కులం ఉండదు,మతం ఉన్నదన్నారు. కొంతమంది ఎన్నికల కాపు నాయకులు పవన్ కళ్యాణ్ కు కుల ముద్ర వేయడానికి అనేక కుట్రలు పన్నటం సిగ్గుచేటన్నారు.జన సేన,టిడిపి పార్టీల పొత్తు ను రాష్ట్రప్రజలు అంతా ఏకీభావం వ్యక్తం చేశారన్నారు.అన్ని వర్గాల ప్రజలు పవన్ కళ్యాణ్ కు అండగా ఉంటే, పదవులు కోసమే కొంతమంది కాపు నాయకుల పేరుతో గందరగోళం సృష్టించడం సరి కాదని కుప్పం,పులివెందుల కాపు మహా పాదయాత్ర రథసారథి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ముక్కలు చేయాలని కొంతమంది వ్రాసే లేఖల పట్ల 225 కులాలు జాగ్రత్తగా ఉండాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.తండ్రిని,బాబాయి ని హత్య చేసిన వాడే,మా నాయకుడు అని, గొడ్డలి పార్టీ కి మా ఓటు అని వితండవాదం చేసే వారి నుంచి దూరంగా ఉండాలని కాపులు మరియు అన్ని వర్గాల వారిని శ్రీనివాసరావు కోరారు.

## ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసికోవాలి: ఎంపీటీసీ తాండ్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి రైతు తమ పంటకు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయంలో రబీ సీజన్ కుగానూ ఈ క్రాప్ నమోదు చేసుకున్న పంట పొలాల రైతుల లిస్ట్ డిస్ప్లే కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఈ క్రాప్ వలన కలుగు ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఈ క్రాప్ చేసుకోవటం వలన రైతులు దళారుల బారిన పడకుండా ధైర్యంగా తమ పంటలను ప్రభుత్వం నిర్ధారించిన ధరలకు అమ్ముకోవటమే కాకుండా, విపత్కర పరిస్థితుల్లో పంటలకు జరిగే నష్టానికి కూడా పంట భీమా పొందవచ్చు అని తెలియ జేశారు. విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ నవ్యశ్రీ ఈ క్రాప్ చేసుకున్న రైతుల లిస్ట్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## నేడు చిన్నారులకు పోలియో చుక్కలు



నగరం, మేజర్‌న్యూస్: పిల్లలకు పోలియో చుక్కలు అధిక శాతం మొదటి రోజైన 3వ తేదీనే వేయాలని, మిగిలిన పిల్లలకు 4,5 తేదీల్లో వేయాలని డాక్టర్ ఆర్. జాన్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ధూళిపూడి పిహెచ్‌సిలో అంగన్‌వాడీ, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పిఎస్ సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమంపై ఒక రోజు శిక్షణనిచ్చారు. ధూళిపూడి పిహెచ్‌సి పరిధిలో 2234 మంది పిల్లలుండగా నూరు శాతం పూర్తి చేయాలన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసే కేంద్రాలు చల్లటి వాతావరణంలో ఉంచాలని, లేనిపక్షంలో వ్యాక్సిన్ చెడిపోతుందని డాక్టర్ ప్రసాద్ హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ సందిపోగు బాబురావు, హెల్త్ సూపర్‌వైజర్లు త్యాగరాజు, స్వర్ణలత, కోటేశ్వరమ్మ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తదితరులు హాజరయ్యారు.

## సంక్షేమ సారథి వైయస్ జగన్ మాత్రమే: సచివాలయ కన్వీనర్లు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం పరిధిలోని చిన్న పులివర్రు గ్రామంలో శనివారం జరిగిన జగనన్న కాలనీసంబంధించిశాశ్వత రిజిస్టర్ పట్టాలు. వైస్ ఎంపీపీ కనపర్తి మాణిక్యం అందజేశారు ఈ సంద ర్భంగా సచివాలయ కన్వీనర్లు మాతంగి రత్నకుమార్ దున్న వెంకయ్య కనపర్తి మోహన్రావు లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019లో ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్ల స్థలం ఇస్తాం అని హామీ ఇచ్చి నెరవేర్చిన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అని అన్నారు రిజిస్ట్రేషన్ సైతం పేదవారికి భారం కాకుడదని ప్రభుత్వమే ఆ ఖర్చు లన్నీ బరాయించి రిజిస్టర్ చేసి అక్కాచెల్లె ముచ్చట్లు అందించడం శుభ పరిణామం అని కొనియాడారు నివా స స్థలాల పట్టాలు తాడిగిరిపాడు గ్రామానికి సంబం ధించి 32 రిజిస్టర్ నివాస స్థలాలు పట్టాలు అంద జేశారు. రాబోయే రోజుల్లో అనేక మంది వస్తుంటారని మన ఇంటికి మంచి చేసిన జగన్మోహన్ రెడ్డి మర్చి పోకూడదని అలానే మన నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించబడ్డా వరికూటి అశోక్ బాబుని నిండు మనసుతో దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి వర రాజు బాబు, దున్న బాబురావు, పిల్లి రాజారత్నం, బాణాల రవి కుమార్ పుప్పాల సురేంద్ర గుర్రం రామాంజనేయులు, కొమరాబత్తుల శేఖర్రావు విఆర్ఓ శాత రోహిణి ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ డిజిటల్ అసిస్టెంట్ పెనుమూడి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తాం: బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్ల పై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు కొనసాగుతు ందని బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో ఎన్నిక లను ప్రశాంతంగా నిర్వహిం చుటకు అన్ని చర్యలు చేపడుతున్నామని బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ తెలిపారు.బాపట్ల సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా నియమితులైన మురళీకృష్ణ, మాట్లాడుతూబీ బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామ న్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా రౌడీ మూకలపై గంజాయి మాదకద్రవ్యాల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేస్తామని రౌడీలపై ఉక్కుపాదంమోపి ఎటువంటి అల్లర్లు తావు లేకుండా ఎన్నికలను పగడ్బందీక నిర్వహిస్తామన్నారు. అలాగే లైసెన్స్ గన్నులు కలిగిన వారి వద్ద నుండి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలకు పాల్పడవద్దని ప్రశాం తంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలం దరూ సహకరించాలని వారు కోరారు. రౌడీ సస్పెక్ట్ లపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారొద్దని తెలిపారు. డ్రగ్స్ వాడినా రవాణా చేసిన చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట ప్రకారం హెరాయిన్, కొకైన్, గంజాయి, నాటు సారా, లాంటి మత్తుపదార్థాలు వాడడంతో మనిషి మెదడుపై మత్తు ప్రభావంతో ఆలోచన శక్తి నశించి యువత నేరాలు బాట పడుతున్నారన్నారు. యువత అలాంటి చెడు దారుల్లో ఉండక సరైన మార్గంలో నడుచుకోవాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఏదేమైనా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఉన్నతాధికారుల ఆదేశాలను శిరసా వహిస్తామని తెలిపారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలపై నో ఆక్సిడెంట్ డే



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు శనివారం నిర్వహించడం జరిగింది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా ప్రజలకు సూచించిన నేపథ్యంలో మార్చి 02న శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో 'నో యాక్సిడెంట్ డే'లో భాగంగా వేటపాలెం ఎస్ఐ జీ.సురేష్ తన సిబ్బందితో వేటపాలెం కూడలి నందు, వేటపాలెం బైపాస్‌లో శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి, వాహన చోదకులకు, ప్రయాణికులకు రహదారి భద్రత నియమాల గురించి, హెల్మెట్ ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడంతో పాటు బైక్ పై త్రిబుల్ డ్రైవ్ చేస్తున్న వారిని, పెండింగ్ చలానాలు మొదలగు అంశాలపై కేసు నమోదు చేయడం వారిని కోర్టుకు హాజరుపరచడం జరుగుతుందని అన్నారు.

# కోన అవినీతిపై ధ్వజమెత్తిన గొల్లపల్లి శ్రీనివాసరావు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఏ లేవుట్ అనుమతులకు గాని, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ కి గాని, అక్రమ ఇసుక క్వారీలవారివద్ద గాని ఎలాంటి ముడుపులు స్వీకరించి ఉండలేదని మీరు గాని మీ అనుచరులు గాని మీ కుటుంబ సభ్యులు గాని నిజాయితీగా వచ్చి ప్రమాణం చేయగలరా. మచ్చలేని నరేంద్రవర్మ గురించి విమర్శించే నైతిక అర్హత మీకు గాని, మీ వాళ్లకు గాని ఉన్నదా. అభివృద్ధి అని చెప్పుకుంటూ చీలురోడ్డు సెంటరులో డివైడర్ ని సంవత్సరం క్రితం నిర్మించి మళ్లి పడేసి కట్టడం బాపట్లను అభివృద్ధి చేసినట్టా అంటూ డివైడర్ చిత్రాలను చూపించారు. ఇంజినీరింగ్ కాలేజి వద్ద నుండి మార్కెట్ యార్డు వరకు 100, 80, 60 అడుగుల రోడ్లు నిర్మించి అభివృద్ధి అని చెప్పకుంటూ ఎంతో మంది దగ్గర నీవు సూట్ కేసులు తీసుకున్నది యాదార్థం కాదా.భావన్నారాయణ స్వామి గుడి వద్ద నుండి ఆంజనేయస్వామి గుడి వరకు స్ట్రైట్ రోడ్డు అని ప్రగల్బాలు పలికి భావన్నారాయణ స్వామి గుడి వద్ద



నుండి గడియారస్థంభం వరకు నీ సొంత బిల్డింగ్ కు లబ్ది చేకూరేలాగ, మరలా గడియార స్తంభం నుండి ఆంజనేయస్వామి గుడి వరకు నీకు ముడుపులు ముట్టేలాగ ఎలైన్మెంట్ ని మార్చడం నిజాం కాదా.మీరు ఇసుక గురించి మాట్లాడే ముందు బధిరుల పాఠశాల వెనుక 100 అడుగుల లోతు మట్టిని త్రవ్వి అమ్ము కుంటుంది నిజాం కాదా అంటూ వాటి చిత్రాలను చూపించారు. మరలా దానిని చేపల చెరువుగా మార్చి అనేక రకాలైన వ్యర్థాలను అందులో వేస్తూ కలుషిత వాతావరణంతో ప్రజలను ఇబ్బంది పెడుతుంది నిజం కాదా.పేదవాడు ఇంటి నిర్మాణం కోసం ట్రక్కు ఇసుక దొరక్కుండా నీ అవినీతి ఇసుక దందా కోసం ఈ నియోజకవర్గంలో వేల మంది పేద ట్రాక్టరు యజ మానుల మీద అక్రమ కేసులు బనాయించి వేధించి ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేసింది మీరు కాదా. మా నాయకుడు పరిశ్రమలు పెట్టి అనేకమంది నిరుద్యో గులకు ఉపాధి కల్పించిన ఘనత. అనేకమంది వ్యాపారస్తుల పొట్టకొట్టిన ఘనత మీది కాదా. మీరు 2 ఎకరాల దళితుల భూమిలో మంచి నీరు తీసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని మీరు ఆరోపించారు. మేము పేద వాడికి కేవలం రూ.5/-లకే 20లీటర్ల మినరల్ వాటర్ ఇంటింటికి అందించడం వ్యాపారం అవుతుందో బాపట్ల పట్టణంలో ఏ ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేకుండా చేసి కేవలం మీ పెట్రోల్ బంకునే నడిపించడం వ్యాపారమౌతుందో ఈ నియోజకవర్గ ప్రజలందరికి బాగానే తెలుసు. దళి తులకు చెందిన 2 ఎకరాల భూమిని మా నాయకుడు అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లు మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపిస్తారా. బాపట్ల పార్లమెంటు ఎస్సీ రిజర్వేషన్ అవ్వడం చారిత్రాత్మక తప్పిదం అని దళితులను అవమాన పరచిన చరిత్ర మీది కాదా. మే ము ఎలాంటి అవినీతి చేయలేదని ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని గొల్లపల్లి శ్రీనివాసరావుఅన్నారు.

## చతుర్ధ వార్షికోత్సవ వేడుకలకు ముత్తుములకు ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని శ్రీ మడియాలేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. 3వ తేదీ ఆదివారం నాడు కొంగలవీడు రోడ్డులోని శ్రీ శ్రీ పోతురాజు సమేత మడియాలేశ్వర స్వామి వారి చతుర్ధ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని అశోక్ రెడ్డికి ఆహ్వానం పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు ఆవులమంద శ్రీనివాసులు, బోయి లపల్లి కిషోర్, పాలకవీటి బాలచెన్నయ్య, గోపాల్, వేములపాటి చంటి, సరిజాముల ఖాదరయ్య, కొమరో లు శ్రీనివాసులు, వేములపాటి చెన్నయ్య, గురువయ్య, చిలకల రమణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులుగా తీర్చిదిద్దిననాడే బాలల హక్కుల పరిరక్షణ సాధ్యం

నగరం, మేజర్‌న్యూస్ : నిరుపేదల్లో నిరక్షరాస్యత రూపు మాపి విద్యావంతులుగా తీర్చిదిద్దిననాడే బాలల హక్కుల పరిరక్షణ సాధ్యపడుతుందని, సమాజంలో బాలల హక్కులకు విఘాతం కలగకుండా, రూపుమాపేందుకు విద్యావంతులను చేయటం ఒక్కటే మార్గమని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించిన మండల స్థాయి స్టేక్ హెూల్డర్స్ సమావేశంలో శ్రీకృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాలలు బడుల్లోనే ఉండాలని, ఎక్కడైనా వ్యాపార సంస్థలు, ప్రమాదకరమైన పరిశ్రమల్లో పనిచేస్తుంటే అలా ంటి వారిని గుర్తించి బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిఆర్‌డిఏ ఏరియా కో ఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ బాలల సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక ప్రణాళికలు రూపొందించామన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వివాహాలు ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారణమౌతాయని హెచ్చరిం




చారు. అనంతరం స్థానిక సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కుట్టు శిక్షణ కేంద్రం బాలికలు బృందం బాల్య వివాహాల నిర్మూలనకై చైతన్య గీతాలు ఆలపించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ సురేంద్రనాథ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత, ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్, అంగన్ వాడీ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, డిఆర్‌డిఏ ఏపిఎం, డ్వాక్రా సంఘాల యానిమేటర్లు, సంస్థ యాక్సిస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకరరావు, మండల కోఆర్డినే టర్లు కొమరగిరి నాగేశ్వరరావు, బేతపూడి నాగేంద్రరావు, పెట్ల మరియజ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే కోన రఘుపతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మం డలం పాతనందాయపాలెం గ్రామా నికి చెందిన కోకి వీరారెడ్డి, పిట్టు గోపాల్ రెడ్డి గార్ల రెండు గృహాలు ప్రమాదవ శాత్తు అగ్ని ప్రమాదానికి గురి అవ్వడం తో సర్వం కోల్పోయిన ఇరు కుటుంబాల వారిని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పరామర్శించారు. ఒకొక్క కుటుంబానికి 10000/- ఆర్థిక సప యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యల్లవుల ఏడుకొండలు, అక్కల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మండల ప్రజా పరిషత్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్ : కార్యాల యంలో శనివారం మం డల, గ్రామ ఐక్య సంఘాల సమావేశం నిర్వహిం చారు.మండల సమాఖ్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షత వహించగా, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండల పరిధిలో పని చేస్తున్న వి ఏ లు సక్రమంగా పని చేసి చిన్న సంఘాలు,గ్రామ సంఘాలు మరియు మండల సమాఖ్యలు ఏ గ్రేడ్ వచ్చేలా కృషి చేయాలన్నారు.ప్రతి గ్రా మ అధ్యక్షురాలు ప్రతి నెల తమ పరిధి లో ఉన్న చిన్న సంఘాలు గ్రామ సం ఘ సమావేశాలు క్రమం తప్పకుం డా జరిగేలా చూస్తూ సమావేశాన్ని పుస్త క నిర్వహణ చేసి, అప్పులు చెల్లించిన సంఘాల సమావేశంలో అందించాల న్నారు. అలాగే పాడి పరిశ్రమ మరియు



కుట్టు మిషన్ మొదలైన కార్యక్రమాల పై ఆసక్తి ఉన్నవారు మండల సమాఖ్య కార్యాలయం లేదా ఆయా గ్రామ సం ఘాల యనిమేటర్లను సంప్రదించా లని తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూ లనా సంఘాలు రెండు కలిసి ఈ నెల నుండి సమన్వయంతో పనిచేస్తు ప్రకృతి వ్యవసాయం యొక్క అవశ్యక తను ప్రజలలోకి విస్తారంగా తీసుకు వెళ్లి వాటి ద్వార వచ్చే ప్రతి ఫలాలు ఉపయోగాలు ప్రతి ఒక్క కుటుం భాని కి ఉపయోగపడేలా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కోసాదికారి కట్టా జ్యోతి,శ్రీనిధి మేనేజర్ పి అశోక్,ఏపీ సీ ఎన్ ఎఫ్ మార్కెటింగ్ సి ఆర్‌పిబి శ్రీనివాస రావు,ఐబి ఎం టి బాలు, శివనాగే శ్వరమ్మ,ఎంసీఏ ఝా న్సీ, అకించంద్, బత్తుల శిరీష, మరి యు మండల సమైక్య కార్య నిర్వహణ సభ్యులు, యాని మేటర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి బ్యాటరీ బండి అందచేత



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల లోని మొద్దులపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడికి శనివారం బ్యాటరీ బండి పంపిణీ చేసిన గిద్దలూరు శాసనస భ్యులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు, ఏపీ ఐసిసిఐ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి, పిన్నికి లక్ష్మీ ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 37మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరిక



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎట్ర వారిపాలెంకు చెందిన ఎట్ర రేడంకారెడ్డి ఆధ్వర్యంలో 37మంది వైసీపీ కార్య కర్తలు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్య ర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలు గుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వై భూప తిరావు, నక్కల వెంకటస్వామి , జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్ రెడ్డి,షేక్ బాజి ,పిట్ల వసంతరెడ్డి ,కుమ్మరికుంట దాస్ ,కట్టా సుజాత ,బొడ్డుకురి విజయ ,పి.చంద్రశేఖర్ రెడ్డి, మద్దాల ముసలయ్య ,పట్టాభి,పఠాన్ అహ్మద్ బాష ,రఫీ ,గఫూర్ ,జనసేన పార్టీ గొట్టిపాటి శ్రీకృష్ణ ,చిలకల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల మూడవ తేదీ ఆది వారం జరగనున్న జాతీయ పల్స్ కార్యక్రమం సంద ర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ ఆధ్వర్యంలో జిల్లా అది కారుల ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిద్దలూరు మండలంలో కూడా ఈ నెల మూడు నుంచి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆదివారం రోజున జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 85 బూతులను, 08 మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశామని జనసంద్రంగా ఎక్కువగా సంచరించే చోట రైల్వే స్టేషన్లలో, బస్టాండ్‌లలో ప్రధాన కూడళ్ళ వద్ద కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని తర్వాత మూడు నాలుగో తేదీలు ఆశాలు, ఏఎన్ఎంలు మిగిలిన వారికి ఇంటింటికి వెళ్లి పోలోయో చుక్కలు అందిస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పల్స్ పోలియో వేయించుకొని పోలియో మహ మ్మారి రాకుండా తరిమికొట్టాలని తల్లిదండ్రులు, ప్రజలు దీనికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణం శెట్టిపల్లె మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, కోటగడ్డ



అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్ మహబూబ్ షరీఫ్, నంద్యాల రోడ్డు అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్ భార్గవ రంగారెడ్డి, కృష్ణంశెట్టిపల్లె, సంజీరా వుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది ఏఎన్ ఎంలు, ఆశలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## 7న నారా లోకేష్ శంఖారావం

**- సభా ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభ ఈనెల 7వ తేదీన జరగనున్నట్లు టీడీపీ ఇన్ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఒంగోలు రోడ్డు హెచ్పిపి పెట్రోల్ బంకు సమీపంలో నిర్వహించనున్న సభా ప్రాంగణ ఏర్పాట్లను అశోక్ రెడ్డి టీడీపీ ముఖ్య నాయకులతో కలిసి శనివారం సాయంత్రం పరిశీలించారు. మార్చి 7వ తేదీ గురువారం ఉదయం జరిగే శంఖారావం సభకు నియోజకవర్గంలోని తెలుగుదేశం శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రచార వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: తెదేపా జనసేన పార్టీల గెలుపే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న "కొట్టే" ఇంటిపేరు గల పలువురు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 25 ఇన్నోవా ప్రచార వాహనాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంతమాగులూరు మండలం అడ్డరోడ్డు వద్ద గల తెదేపా పార్టీ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన సూపర్ సిక్స్ ఉమ్మడి మేనిఫెస్టోలో మహాశక్తి పథకంతో మహిళామణులకు భరోసా కల్పిస్తూ మహిళా సాధికారత సాధించే ప్రభుత్వాన్ని నెలకొల్పాలనే లక్ష్యంతోను మరియు రాష్ట్రంలో జగన్ రెడ్డి విధ్వంసక పాలన నుండి విముక్తులను చేయటం కోసం యువత భవిష్యత్తుకు బాటలు వేసేలా ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్ళి వారిని చైతన్యవంతులను చేసి తెదేపా జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారు.

ఏమీ ఆశించకుండా వ్యయప్రయాసలకూర్చి పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కొట్టే కుటుంబ సభ్యుల అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కొరిసపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు కొట్టే రవీంద్ర, కొట్టే వెంకట్రావు, కొట్టే నారాయణ, కొట్టే సాయి, కొట్టే యశ్వంత్, చల్లా మహేష్, తదితరులు ఉన్నారు.

# జగనన్న కోసం సైనికుల్లా పని చేయండి





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి కోసం వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని, 175 నియోజకవర్గాలు గెలవాలన్న సంకల్పాన్ని నెరవేర్చాలని రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త మేరుగ నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం రాత్రి చీమకుర్తి పట్టణంలోని రెండవ సచివాలయ పరిధిలోని నెహ్రూనగర్‌లో సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున వైఎస్సార్‌పార్టీ శ్రేణులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని తట్టుకోలేక జనసేన, బీజేపీలతో కలసి ఈ మధ్య వచ్చిన షర్మిలమ్మతో కూడా కూటమి ఏర్పాటు చేసుకోవటానికి టిడిపి అధినేత చంద్రబాబు ప్రయత్నించటం సిగ్గుచేటన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యత, క్రమశిక్షణతో వైఎస్సార్ సీపీని 2024లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జగనన్న దేశ చరిత్రలో సుస్థిర స్థానంలో నిలిచిపోయారన్నారన్నారు. ప్రజలు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి, జగనన్నకు అండగా నిలవాలన్నారు. తొలుత వైఎస్సార్‌పార్టీ జెండాను మంత్రి మేరుగ నాగార్జున ఎగురవేశారు. అనంతరం నెహ్రూ నగర్‌లోని రామాలయంలో మంత్రి నాగార్జున ప్రత్యేక పూజలల్లో పాల్గొన్నారు. పరిచయ కార్యక్రమంలో జగనన్న గృహాల లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లును మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు వైస్ చైర్మను బాపతు వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, జెసీయస్ ఇన్‌చార్జి మంచా హరికృష్ణ, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పని చేసి విజయం సాధిద్దాం

**- ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డీ**

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్య మంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దామని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. తాళ్లూరు మండలంలోని తూర్పుగంగవరంలో గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తొలుత గుంటిగంగా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీ నర్ యాడిక శ్రీనివాసరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు పి.దేవదానం, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, నాయకులు గుజ్జుల తిరుపతి రెడ్డి, చాట్ల ఇమ్మానియేలు, సర్పంచులు మందా శ్యాంసన్, చిమటా సుబ్బారావు, ఉప సర్పంచ్ వై.కాశిరెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (చందన), గోపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీలో జయంత్ బాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుండ్లాపల్లి గ్రామంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని సామాజిక వర్గాలకు ఉగాది కానుక, క్రిస్టమస్ కానుక, రంజాన్ కానుకలు ఇచ్చారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశారు. ఎస్సీ సోదరులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జీవనోపాధి కల్పించారు. బీసీ సోదరులకు బీసీ కార్పొరేషన్ ద్వారా జీవనోపాధి కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు మెరుగైన పిఆర్సి, అనేక సదుపాయాలు కల్పించారు. కానీ ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎస్సీ సోదరులకు, బీసీ సోదరులకు, కార్పొరేషన్లు ఎత్తివేసి తీరని అన్యాయం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడక స్వాములు, యూనిట్ ఇన్చార్జి పారా నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పోకూరి శ్రీనివాసరావు, క్లస్టర్. ఇంచార్జ్ దేవాబత్తిని ప్రసాదరావు, తుమ్మల సుధాకర్ రావు, తేళ్ల సుబ్బారావు, అడ్డాల రవిబాబు, కొప్పోలు అంకమ్మరావు, శ్రీధర్, అల్లరి రమణయ్య, రంప తోటి యానాది, దోప్పలపూడి శ్రీను, మద్దులూరు మోహన్ రావు, ధర్నాటి జాషువా దొడ్డవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముళ్ళూరి మురళి,మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్ రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు 6వరోజు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, గడికోట గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంప్పిణి చేసి గిద్దలూరులో



టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గిద్దలూరు మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచకాలకు హద్దు లేకుండా పోతుంది



పొదిలి,మేజర్‌న్యూస్ : వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేకుండా పోతుందని, చరమగీతం పాడే రోజు దగ్గర్లోకి వచ్చిందని మార్కాపురం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు, గోగినేనివారిపాలెం, అన్నవరం గ్రామాల్లో బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, వెలుగొండ ప్రాజక్టు పూర్తి చేయటంతో పాటు, మార్కాపురం జిల్లా చేస్తామన్నారు.కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# సియంగా జగన్‌రెడ్డి అనర్హుడు: ఎమ్మెల్యే గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: పుట్టా వారిపాలెంలోని అతిథి గృహంలో శనివారం బల్లికురవ మండలంలోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నేతలు,కార్యకర్తలు, క్లస్టర్,యూనిట్ బూత్,పేజీ నేస్తం సభ్యులతో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కొప్పెరపాలెం, ఉప్పుమాగులూరు, వేమవరం, కె.రాజుపాలెం, గంగపాలెం, పాతమల్లాయపాలెం, కొండాయపాలెం, చెన్నుపల్లి, నక్కబొక్కలపాడు, గుంటుపల్లి గ్రామాల్లోని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం లభించాలంటే బాబు పాలన మళ్లీ రావాలి. ఈ క్రమంలోనే భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారని గ్రామలలోని నేతలందరూ ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించాలని, ఓటరు జాబితా పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అలాగే నిన్న జరిగిన వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీతా రెడ్డి మీడియా సమావేశంపై స్పందిస్తూ వివేకానందరెడ్డి హత్యకేసులో పాత్ర, సూత్రధారులు పైన విచారణ జరగాలని, రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని హతమార్చిందని, గొడ్డలి పోటు కారణంగానే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత ఖచ్చితంగా ఎలా చెప్పారని, సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపేశారో ప్రజలకు తెలుపాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలి, సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు అని ప్రశ్నిం చారు. సునీత తెలిపిన వివరాల ప్రకారం బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటి, వివేకా ఎలా చనిపోయారో జగన్‌కి తెలుసు,మరి దాన్ని ఎందుకు దాచాలనుకుంటు న్నారు. హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం,హత్యా రాజకీయా లకు అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం అని అన్నారు,వంచన, మోసం, కుట్రలు,కుతంత్రాలు చేసే పార్టీకి అభివృద్ధి,సంక్షేమం చేసే పార్టీల కు మధ్య యుద్ధం.వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుల మాన,ప్రాణాలకు కూడా రక్షణ ఉండదని ఆయన అన్నారు.సునీత న్యాయపోరాటానికి 5కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ అండగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రజల మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే ఖచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలని ప్రజలకు ఎమ్మెల్యే గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఇజ్రాయెల్, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## రెండో రోజు క్విస్‌లో ప్రత్యేక శిబిరం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని వెంగముక్కపాలెంలో క్విస్ కాలేజ్ అఫ్ ఫార్మసీ ఏన్ఎస్ఎస్ యూనిట్ వారిఆధ్వర్యంలో ప్రతేక్య శిబిరం నిర్వరామంగా కొనసాగుతున్నట్లు కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా. గాయత్రి తెలియజేశారు. రెండవ రోజులో భాగంగా మొక్కలు నాటారు. అనంతరము స్టెప్, ప్రకాశం తరుపున కెరీర్ కౌన్సిలింగ్, మానసిక దృడత్వంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామని కళాశాల ప్రిన్సిపాల్ డా. డీ దక్షిణామూర్తి తెలియజేసారు. స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణు మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ అనేది వ్యక్తులకు కెరీర్ ఎంపికలను గుర్తించడానికి అవసరమైన జ్ఞానం, సమాచారం, నైపుణ్యాలు, అనుభవాన్ని పొందడంలో సహాయపడటానికి ఒక కెరీర్ నిర్ణయం తీసుకునేలా వారిని కుదించడానికి వారికి ఇచ్చే మార్గదర్శకత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, స్టెప్ సిబ్బంది, అనిల్ కుమార్, సైకాలజీ కౌన్సెలర్, ఏన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యమ్రానికి ఏన్ఎస్ఎస్ అండ్ యూత్ ఐఆర్‌సిఎస్ కోర్డినేటర్ ధనముర్తి పర్యవేక్షింశారు.

## ఉపాధ్యాయ సంఘాలతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉపాధ్యాయ సంఘాలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలని ఏపీటీఎఫ్ సంఘనాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్రను కలిసి వెండి పత్రం సమర్పించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా విద్యాశాఖ అధికారిని సుభద్రను ఎపిటిఎఫ్ పక్షాన కలిసి బొకే, శాలువాతో సన్మానించి సత్క రించారు. ఎపిటిఎఫ్ డైరీని బహుకరించారు. స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ ఇవ్వాలని, ఉపాధ్యాయ సంఘాలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలని, పెండింగ్ సమస్యలన్నీ పరిస్కరించాలని కోరడం జరిగింది. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేయబడ్డ ఉద్యోగ మిత్రులకు ఉపయోగపడే ఏటీ ఎం పౌచులను డిఇఓచే ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డివైఈవో అనిత రోజ్‌రాణి, ఎ.డి వాణి సురేఖ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేవి జి కీర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్, సీనియర్ కార్యకర్త పి. ఆంజనేయులు, ఐఫియా కౌన్సిలర్ పి.వి.సుబ్బారావు పాల్గొన్నారు.

# దళితుల భూమి దళితులకు దక్కేవరకు ఉద్యమిస్తాం



### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళితుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించి, అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన వారిని తొలగించి లబ్ధిదారులకు ఆ భూములు దక్కేవరకు ఉద్యమిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. పెద్దచెర్లోపల్లి మండలం కోదండ రామపురం, మెట్ల వారి పాలెం గ్రామాలకు చెందిన 22 దళిత కుటుంబాల వారికి 1994లో ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా 44 ఎకరాలను కొనుగోలు చేసి పట్టాలిచ్చిందని తెలిపారు. ఆ భూమి అభివృద్ధికి ప్రభుత్వం బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి బావులు తవ్వుకొని సాగు చేసుకునెందుకు తోడ్పాటు అందించారని తెలిపారు. నేడు ఆ భూముల్లో స్థానికేతరులైన కొందరు రాజకీయ నాయకులు, స్థానిక రాజకీయ నాయకులతో కలిసి అక్రమంగా ఆక్రమించి దళితులను వారి భూముల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని, పోలీస్ అధికారులను అనుకూలత చేసుకుని అనుకూలత చేసుకొని బెదిరింపులకు పాల్పడి, భూములను పేదలకు దక్కకుండా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం బాధ్యత దళితులు తమకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను కలిసిన అనంతరం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఈ భూ ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన విషయాలను పత్రికలకు వారికి వివరించడం జరిగింది. చట్టరీత్యా అన్ని హక్కులు కలిగిన దళితులను వారి భూముల నుండి వారిని దూరం చేసేందుకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే పేదలను కదిలించి దళితుల భూములు దళితులకు దక్కేవరకు ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, భూహక్కుదారులు ఎర్రగుంట్ల బాలయ్య, వై నారాయణ, రాగి మాల్యాద్రి, ఎర్రగుంట్ల చిన్న బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీ కలిగిన నరేంద్రవర్మపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించం

### టిడిపి పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు

బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొలపల శ్రీనివాసరావు మాట్లాడుతూ లేవుట్ అనుమతులకు గాని, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ కి గాని, అక్రమ ఇసుక క్వారీల వారి వద్ద గాని ఎలాంటి ముడుపులు స్వీకరించి ఉండలేదని ఎమ్మెల్యే కోన రఘుపతి గాని మీ అనుచరులు గాని మీ కుటుంబ సభ్యులు గాని నిజాయితీగా వచ్చి ప్రమాణం చేయగలరా.? నిజాయతి కలిగిన మా నాయకుడు నరేంద్రవర్మ గురించి విమర్శించే నైతిక అర్హత మీకు గాని, మీ వాళ్లకు లేదు. అభివృద్ధి అని చెప్పుకుంటూ చీలురోడ్డు సెంటరులో డివైడర్ ని సంవత్సరం క్రితం నిర్మించి మళ్లీ పడేసి కట్టడం బాపట్లను అభివృద్ధి చేసినట్టా...ఇంజినీరింగ్ కాలేజి వద్ద నుండి మార్కెట్ యార్డు వరకు 100, 80, 60 అడుగుల రోడ్లు నిర్మించి అభివృద్ధి అని చెప్పుకుంటూ ఎంతో మంది దగ్గర నీవు సూట్కేసులు తీసుకున్నది యాదార్థం కాదా అని ప్రశ్నించారు. భావన్నారాయణ స్వామి గుడి వద్ద నుండి



ఆంజనేయస్వామి గుడి వరకు స్ట్రెట్ రోడ్డు అని ప్రగల్భాలు పలికి ...భావన్నారాయణ స్వామి గుడి వద్ద నుండి గడియారస్థంభం వరకు నీ సొంత బిల్డింగ్కి లబ్దిచేకూరేలాగ, మరలా గడియారస్థంబం నుండి ఆంజనేయస్వామి గుడి వరకు నీకు ముడుపులు ముట్టేలాగ ఎలైన్మెంట్ ని మార్చడం నిజం కాదా?
మీరు ఇసుక గురించి మాట్లాడే ముందు బధిరుల పాఠశాల వెనుక 100 అడుగుల లోతు మట్టిని త్రవ్వి అమ్ముకుంటుంది నిజాం కాదా...మరలా దానిని చేపల చెరువుగా మార్చి అనేక రకాలైన వ్యర్థాలను అందులోవేస్తూ కలుషిత వాతావరణంతో ప్రజలను ఇబ్బంది పెడుతుంది నిజం కాదా ?
పేదవాడు ఇంటి నిర్మాణం కోసం ట్రక్కు ఇసుక దొరక్కుండా నీ అవినీతి ఇసుక దందా కోసం ఈ నియోజకవర్గంలో వేల మంది పేద ట్రాక్టరు యజమానుల మీద అక్రమ కేసులు బనాయించి ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేసింది మీరు కాదా
మా నాయకుడు పరిశ్రమలు పెట్టి అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత మా దైతే అనేకమంది వ్యాపారస్తుల పొట్టకొట్టిన ఘనత మీది కాదా. మీరు 2ఎకరాల దళితుల భూమిలో మంచినీరు తీసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని మీరు ఆరోపించారు. మేము పేద వాడికి కేవలం రూ.5లకే 20లీటర్ల మినరల్ వాటర్ ఇంటింటికి అందించడం వ్యాపారామైతుందో ?... బాపట్ల పట్టణంలో ఏఒక్క పెట్రోల్ బంక్ కూడా లేకుండా చేసి కేవలం మీ పెట్రోల్ బంకునే నడిపించడం వ్యాపారమౌతుందో...? ఈ నియోజకవర్గ ప్రజలందరికి బాగానే తెలుసు...!
దళితులకు చెందిన 2ఎకరాల భూమిని మా నాయకుడు అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లు మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపించగలరా ...? బాపట్ల పార్లమెంటు ఎస్సీ రిజర్వేషన్ అవ్వడం చారిత్రాత్మక తప్పిదం అని దళితులను అవమాన పరచిన చరిత్ర మీది కాదా ?

బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయబాబు మాట్లాడుతూ విద్యా కేంద్రంగా ఉన్న బాపట్లను గంజాయి కేంద్రంగా మార్చిన ఘనత మీది కాదా..? గంజాయి మత్తులో హత్య చేసిన వారిని వైసిపి నాయకులు పోలీసు శాఖకు రికమండేషన్ చేసిన మాట నిజం కాదాఅని అన్నారు.
మా నాయకుడు ఇసుక దోపిడీ జరుగుతుందని అని చెబితే వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు దాని గురించి సమాధానం చెప్పలేదు, జగనన్న కాలనీలో స్థలం ఎలా వచ్చిందని అడిగితే దానికి సమాధానం లేదన్నారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యనిర్వాహక కార్యదర్శి వేమవరపు విజయ్ గారు మాట్లాడుతూ మా నాయకుడు ప్రజలకు సేవ చేస్తుంటే.. మీరు మీ ప్రభుత్వం ప్రజలను దోచుకుం టున్నారని అన్నారు.
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుర్లె రామ సుబ్బారావు మాట్లాడుతూ అభివృద్ధి పేరు చెప్పుకొని రోడ్లు వెడల్పు చేసి సగం దోచుకున్నారు.. వ్యాపారులు వ్యాపారం చేసుకోవడానికి వీలు లేకుండా చేశారన్నారు.

## టీడీపీ కార్యకర్త మరణంపై సంతాపం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గండ్లో పల్లి గ్రామానికి చెందిన ఐ టీడీపీ నాయకుడు నల్లబోతుల నాగరాజు బంధువు మీనిగ వెంకట లక్ష్మమ్మ ఇవాళ ఉదయం ఆకస్మికంగా మరణించటం జరిగింది. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలియడం తో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు రావి శ్రీనివాసులు, రామ గోపాలపురం సర్పంచ్ బొబ్బా రమణా రెడ్డి, ఐటీ వింగ్ బొబ్బా నాగ భూపాల్ రెడ్డి తదితరులు వారి గ్రామం వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులుకు ధైర్యం చెప్పటం జరిగింది.

## టిడిపిని వీడి వైసీపీలో చేరిన పిట్టు వెంకటేశ్వర రెడ్డి అనుచరులు



బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యేట్రావారి పాలెం గ్రామానికి చెందిన పిట్టు వెంకటేశ్వర రెడ్డి అలియాస్ బుడ్డ వెంకన్న సుమారు 30 మంది తన అనుచరులతో టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. బాపట్ల శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ ఇన్చార్జ్ కోన రఘుపతి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామి రెడ్డి, మండల కన్వీనర్ ఏడుకొండలు కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్ వైసీపీ కీలక నేత పేరాల వెంకట సురేష్ సర్పంచ్ నక్క లలిత కుమారి, అమీర్ బేగ్, వైసిపి నాయకులు పెద్ద శ్రీనివాస్ రెడ్డి, ఆగస్టిన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహొత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన తాడిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి మహొత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎర్రగొండ పాలెం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త చంద్రశేఖర్ దేవస్థానం పాలకమండలి చైర్మన్ సభ్యులు ఆవిష్కరించారు.

## వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



మాధవరం, మేజర్‌న్యూస్: మండలంలోనీ మాధవరం గ్రామా నికి చెందిన పాలం రాజశేఖర్ రెడ్డి తండ్రి వెంకటేశ్వర్ రెడ్డి వయసు 33 సంవత్సరాలు రెడ్డి కులము మాధవరం గ్రామం ఫిర్యాదు మేరకు ఫిర్యాదు తమ్ముడైన పాలం నాగార్జున రెడ్డి వయసు 30 సంవత్సరాలు అనునతను తూర్పు గంగవరం గ్రామంలో సుమారు ఒక సంవత్సరం నుండి ఫర్నిచర్ షాప్ నడుపుకుంటున్నట్లు, 19. 02.2024 తేదీ నుండి ఉదయం 10 గంటలకు సొంత పని ఉందని ఒంగోలు వెళుతున్నానని చెప్పి వెళ్లినట్లు తర్వాత నుండి ఇంటికి రాకపోయేసరికి తాళ్లూరు పోలీస్ స్టేషన్ నందు తమ్ముడు పాలెం నాగార్జున రెడ్డి ఆచూకి తెలపాలని రిపోర్ట్ చేశారు. ఈ మేరకు తాళ్లూరు ఎస్సై వైవి రమణయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ జనసేన కూటమిని గెలిపించండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో యువత భవిష్యత్తు కోసం టిడిపి జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పంతాని మురళీధరరావు అన్నారు.నియోజకవర్గ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు శూరిటి-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమము శనివారం మండలం లోని ప్రజ్ఞం పంచాయితీ చెక్కవారి పాలెం గ్రామంలో స్థానిక నాయకులు మోర్ల శ్రీను, మిరియాల రామకృష్ణ, సుధాకర్, రాగం కళ్యాణ్, ఆట్ల నరసిం హారావు, ప్రజ్ఞం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగు దేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను వాటి వల్ల రాష్ట్ర ప్రజలకు ఎటువంటి లబ్ధి చేకూరుతుందో వివరించి కరపత్రా లను పంపిణీ చేసి ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలు మౌలిక సదుపా యాలను గ్రామ ప్రజల నుంచి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికా రంలో ఉన్నప్పుడు తెలుగుదేశం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని వారు అన్నారు. మరలా ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని రాష్ట్రంలో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే టిడిపి జనసేన పొత్తులో ఉన్న చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేపల్లె నియోజ కవర్గం లోని శాసనసభ్యునిగా అనగాని సత్యప్రసాద్‌ను గెలిపించు కోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే మన అన్న అనగానికి సైకిల్ గుర్తుపై మీరంతా ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని స్థానికంగా అందుబాటు లో ఉండి మీ ఇంటి బిడ్డగా మీ సమస్యల న్నీ పరిష్కరిస్తాడని వారు ప్రజలను కోరా రు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మైలా నరేష్ యా దవ్, కొలసాని రాము, దాసరి వెంకటేశ్వ రరావు (డీవీఆర్), కూచినపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసన ఎల్లరయ్య, ఉప్పాల సహదేవ రావు, కొలగాని సుధాకర్ బాబు, ఆకా శం వెంకటేశ్వ రావు, టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమిష్టిగా పని చేద్దాం: బుర్ర మధుసూదన్ యాదవ్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సమిష్టిగా పనిచేసి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త బుర్ర మధుసూదన్ యాదవ్ తెలిపారు.మండలంలోని కరేడు గ్రామంలో శనివారం పరిచయ వేదిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గానికి రావటం జరిగిందని, కందుకూరులోనే రాజకీయ జీవితం ప్రారంభించానన్నారు. నియోజక వర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, వారి ఆశీస్సులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, తమకి తప్పకుండా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నని తెలిపారు. సంక్షేమ పథకాలు, ధర్మ పాలన రావాలంటే అందరూ సమిష్టిగా పనిచేసి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డియేనని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ వారు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారం చేపట్టాలని ఆశ పడుతున్నారని, గతంలో చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి, అరకొరగా ఇచ్చారే కానీ ఏ ఒక్క హామీ కూడ సంపూర్ణంగా చేయలేదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల సింగారెడ్డి, వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపాతోనే అభివృద్ధి

- సంక్షేమ సారథి జగనన్న



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం అని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని రాజంపల్లి పంచాయతీ పరిధిలోని అనపర్తివారి పాలెంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సారథి జగనన్న అని అన్నారు. పుచ్చల మెట్లలో టీచర్ లక్ష్మి రాజ్యం కుమార్తె వివాహ కార్యక్రమంకు జడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందిని హాజరు అయ్యి శుభాకాంక్షలు తెలిపారు. ముండ్లమూరు మండలంలోని పులిపాడు పార్టీ నాయకులు ఏటి పెద్ద గురవయ్య మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తూర్పు చౌటపాలెం మృతి చెందిన తూర్పు చౌటపాలెం గ్రామానికి చెందిన మేడగం గోవింద రెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరువురు వ్యక్తుల మధ్య ఘర్షణ ఒకరు మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇరువురు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటన కర్లపాలెం పంచాయతీలో చోటు చేసుకుంది. ఎస్ ఐ పి.జనార్ధన్ కథనం ప్రకారం కర్లపాలెం పంచాయతీ ఇస్లాంపేటకు చెందిన పఠాన్ కరిముల్లా ,ఎం వి రాజుపాలెంకు చెందిన చల్లా పిచ్చయ్య (48) ఇరువురు పాత సామానులు ,ప్లాస్టిక్ సీసాలు అమ్ముకొంటు జీవనం కొనసాగిస్తున్నారు.పాత సామానుల విక్రయ విషయంలో ఇరువురు మధ్య గత నెల 29 న మాట మాట పెరిగి ఘర్షణకు దారితీయడంతో కరిముల్లా కర్రతో పిచ్చయ్య తలపై కొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. శనివారం తెల్లవారుజామున పిచ్చయ్య మృతి చెందినట్లు ఎస్ ఐ జనార్ధన్ తెలిపారు. కేసు నమోదు చేసి మృత దేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పిచ్చయ్య కొట్టి చంపిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని యనాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏకసిరి నరసింహారావు డిమాండ్ చేశారు.పిచ్చయ్య కుటుంబను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పేదలైన పిచ్చయ్యను కొట్టి చంపడం దారుణమని బాధిత కుటుంబమును ఆదుకోవాలని, చంపిన కరిముల్లాను కఠినంగా శిక్షించే వరకు యానాది సంఘాల మహా కూటమి తరపున పోరాటం చేస్తామని నరసింహారావు హెచ్చరించారు.

# ఉభయ దేవాలయాలను దర్శించుకున్న తాడిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకంలో స్వయంభుగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో శనివారం ఎర్రగొండపాలెం నియోజక వర్గవైకాపా సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ త్రిపురాంతకం అధికార పార్టీ నాయకులతో కలిసి అమ్మవారి శ్రీ చక్ర పీఠం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ శర్మ చంద్రశేఖర్ తో ప్రత్యేక కుంకుమార్చన చేయించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అంతకుముందే శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించి చంద్రశేఖర్ నుఆశీర్వదించారు అనంతరం ఈనెల 8వ తేదీన జరగనున్న మహాశివరాత్రి మహొత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు నిత్యం జరిగే కార్యక్రమాల వివరాలతో కూడిన కార్యక్రమాల గోడపత్రికలను శ్రీమద్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు వెంకట సుబ్బారావు దేవాలయ కార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరెడ్డి గ్రామ సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి మండల అధికార పార్టీ అధ్యక్షులు పోల్ రెడ్డి. ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి పెద్దారవీడు మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి ఎర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మండల సొసైటీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి మండల పార్టీ మహిళా అధ్యక్షు రాలు పల్లె సరళ..పాలక మండలి సభ్యులు లింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శర్మ ప్రసాద్ శర్మ. నక్క త్రిపుర రెడ్డి భవనం వెంకట కాశిరెడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం పోలీస్ సర్కిల్‌ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఎస్ఐ సాంబ శివయ్య, ఏఎస్ఐలు భాస్కర్ రెడ్డి, సంజయ్, పోలీస్ సిబ్బంది నాయక్ తదితరులు భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో 66వ సప్తాహ్నిక మహాశివరాత్రి ఉత్సవాలను దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆది నారాయణ, కార్యనిర్వాహణ అధికారి గిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలోశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి వివిధరకాల పూజలు నిర్వహించి



పుణ్యాహవాచనం, పంచగ్రవ్యప్రాసన, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, కలశస్థాపన, నవగ్రహమండ పారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, గణపతి మహానారాయణ మూలమంత్ర పంచసూక్త సహిత మహాసుదర్శన హెూమపూజలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి కార్యక్రమం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం పరిసరాలను

అనంతరం వేదమంత్రాలు మేళతాళాల మధ్య మండపారాధన ప్రవేశం చేశారు.అనంతరం దేవస్థానం అర్చకులు యం.సత్య నారాయణశర్మ, యం.ప్రసాదశర్మల ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ఉభయదాతలుగా అర్చకబృందం గణపతిపూజ, రంగులు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ప్రారంభ పూజా కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఉభయదాతలు శ్రీతులసి సుధాకరశ్రేష్టి, వెంకటలక్ష్మీసుప్రజ దంపతులు, కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఛలో అద్దంకికి బయలు దేరిన యంఆర్‌పియస్, యంఇఎఫ్ బృందం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మందకృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్లో పర్యటనలో భాగంగా శనివారం ఛలో అద్దంకి పిలుపు మేరకు చీమకుర్తి నుండి



యంఆర్‌పియస్, యంఇఎఫ్ బృందం అద్దంకి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఇఎఫ్ లీగల్ అడ్వయిజర్ పాలెపోగు బాబురావు, యంఇఎఫ్ గౌరవాధ్యక్షులు గండి కోటయ్య, యంఇఎఫ్ మండల అధ్యక్షులు ఆలూరి చిరంజీవి, యంఆర్‌పియస గౌరవ అధ్యక్షులు పాటిబండ్ల బిక్షాలు, యంఆర్‌పియస్ సీనియర్ నాయకులు బుట్టి సాల్మన్, యంఆర్‌పియస్ టౌన్ అధ్యక్షులు దొండపాటి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు ఏసుబాబు, కార్యదర్శి కర్ణ ప్రేమ్ కుమార్, ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## 10 మద్యం బాటిళ్లు స్వాధీనం

దొనకొండ, మేజర్‌న్యూస్: విశ్వసనీయ సమాచారం మేరకు దొనకొండలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్‌పై దాడి చేసి ఒకరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పది మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు దొనకొండ ఎస్సై ఎల్.సంపత్ కుమార్ తెలిపారు.



అతనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## నీటి సమస్య తీర్చాలి: పరిటాల సురేష్

దొనకొండ, మేజర్‌న్యూస్: జిల్లా టిడిపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ చేపట్టిన ప్రతి పల్లెకు టిడిపి ప్రజా యాత్ర కార్యక్రమం దొనకొండ మండలంలోని ఇండ్ల చెరువు గ్రామంలో ఏనుగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని నీటి కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైకాపా ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తుందని అన్నారు. ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందన్నారు రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోట సుబ్బయ్య, సుబ్బారావు శ్రీను, దుగేంపూడి యలమంద, చిన యోగాయ్యా, అచ్చీబాబు, వెంకటాద్రి, రాచగొర్ల హరికృష్ణ, పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### – హాజరుకానున్న జెడ్పీ చైర్‌పర్సన్

### బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మంత్రి మేరుగ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని బూచేపల్లి కళ్యాణ మండపంలో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం ఆదివారం ఉదయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించటం జరుగుతుందని, ఉచిత వైద్య శిభిరంలో వైద్య సేవలను ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు అందిస్తారని, ఉచితంగా అన్ని రకాల పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, దర్శి వైఎస్సార్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి పాల్గొంటారని, ఈ అవకాశాన్ని చీమకుర్తి పట్టణ మరియు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు తెలిపారు.

## జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



పొదిలి,మేజర్‌న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలేజీలో వసతులు సక్రమంగా లేక పోవటం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిధులు ఏమి చేస్తున్నారంటూ ఆగ్రహంగా ప్రశ్నించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ చేసి అక్కడ పరిస్థితులు గురించి, సౌకర్యాల గురించి బాలికలతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా, మండల విద్యాశాఖాధికారులు ఉన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పోలియోరహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హెూమద్యుతి అన్నారు. శనివారం సీఎస్ పురం పట్టణంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెూమద్యుతి మాట్లాడుతూ ఆదివారం నుండి ప్రారంభం కానున్న పల్స్ పోలియో కార్యక్రమంలో మండలంలోని 3926 మంది పిల్లలను గుర్తించి 47కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అయిదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికి పోలియో చుక్కలు బాధ్యతగా వేయించాలని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత సమాజస్థాపన లక్ష్యంగా ప్రజలు సహకరించాలని రెండుపోలియో చుక్కలు వేయించి శాశ్వతంగా పోలియో మహమ్మారిని అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హెూమద్యుతి, డాక్టర్ మహేష్, ఆరోగ్యసిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## ఎం.పి.డి.ఓగా శ్రీహరి బాధ్యతలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల ఎం.పి.డి.ఓగా శ్రీహరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన సుగుణమ్మ కొనకనమెట్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీహరికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## అసెంబ్లీ సీటు బీసీలకే కేటాయించాలి

చీరాల, మేజర్ న్యూస్: చీరాల అసెంబ్లీ సీటు బీసీలకే కేటాయించాలని బీసీ సంఘాల నాయకుడు డిమాండ్ చేశారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి నుంచి బీసీలకే అన్ని రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇచ్చేవని గుర్తు చేశారు.



క్రమేపీ బీసీలను పక్కన బెట్టి, బయట నుంచి వచ్చిన వ్యక్తులకు ప్రాధాన్యత కల్పిస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల నియోజకవర్గమైన చీరాలను స్వలాభం కోసం ఆయా పార్టీలు ఓసీలకు టిక్కెట్లు ఇస్తున్నాయన్నారు. స్థానికులను కాదని బయట నుంచి వచ్చిన నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి మాత్రం సూన్యమని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు స్థానికులకు ప్రాధాన్యతనిచ్చి టిక్కెట్లు కేటాయిస్తే ప్రజల మద్దతు ఉంటుందని, లేకుంటే ఆపార్టీ ఓటమి పాలవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేంధ్ర, జూలియస్, శ్రీకృష్ణ, బాబురావు, నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ నాయకుడు నూకతోటి బాబురావు, అవ్వారు ముసలయ్య, మోహనకుమార ధర్మ, గోశాల ఆశీర్వాదం, ఊటుకూరి వెంకటేశ్వర్లు, పులిపాటి రాజు, చుండూరు వాసు, ప్రజా వేదిక ఏసురత్నం, షేక్ జిలాని, లీలా కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిర్మలా కాన్వెంట్‌లో ఫేర్‌వెల్ ఫంక్షన్

పొదిలి,మేజర్‌న్యూస్ : స్థానిక విశ్వనాధపురంలోని నిర్మలా కాన్వెంట్ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో శనివారం ఫేర్‌వెల్ ఫంక్షన్ జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఫేర్‌వెల్ వేడుక చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రూబీ. సిస్టర్ రాణి



అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అభిమానుల సందడిలో వ్యూహం చిత్ర ప్రదర్శన

కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపీ నాయకుల కార్యకర్తల అభిమానుల సందడిలో శనివారం కనిగిరి సుదర్శన్ థియేటర్లో వ్యూహం చిత్ర ప్రదర్శన జరిగింది. కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు, ఇష్టంగా టికెట్లను పంపిణీ చేశారు. వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ మాట్లాడుతూ సుదర్శన్ హాల్లో నాలుగు షోలు ఉచితంగా వ్యూహం సినిమా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కావున



కనిగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు ఉచితంగా ఈ చిత్రాన్ని వీక్షించాలని అన్నారు. వ్యూహం చిత్ర ప్రదర్శన సందర్భంగా అభిమానులు భాణ సంసారాలు, మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, వెలిగండ్ల మాజీ జడ్పిటీసి రామన తిరుపతిరెడ్డి , కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, రామణ బోయిన శ్రీనివాసులు,కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా మహేష్ మహేష్ బాధ్యతలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన ఎస్సైగా మహేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఎస్ఐ శ్రీకాంత్ ఒంగోలు టూ టౌన్‌కి బదిలీ అయ్యారు. ప్రస్తుత ఎస్సై మహేష్ 2014లో ఇదే స్టేషన్లో విధులు నిర్వహించారు. మరలా ఇక్కడ పని చేయటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తోటి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## అద్దంకికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నేతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: అద్దంకిలో శనివారం రాత్రి జరిగే ఎమ్మార్పీఎస్ సభకు మార్కాపురం ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పందిటి కాశీరావు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు తరలి వెళ్లారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని పందిటి కాశిరావు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా పందిటి కాశీరావు నియోజకవర్గంలోని మాదిగ పల్లెల్లో విస్తృతంగా పర్యటించి, ఎస్సీ వర్గీకరణపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్పీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## 50వ బూత్‌లో సూపర్ సిక్స్ పథకాల ప్రచారం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు వెలిగండ్ల మండలం కేంద్రం 50వ బూత్‌లో శనివారం తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను గురించి నాయకులు ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, 50వ బూతు ఇంచార్జ్ దారెడ్డి వెంకటసుబ్బారెడ్డి, టిడిపి అధ్యక్షులు కారంపూడి కృష్ణారావు టిడిపి కార్యకర్తలు కారుమంచి ఖాజావలి, తాళ్లూరు కోటేశ్వరరావు, బొప్పరాజు నరసింహ రావు, చిట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డివాము దగ్ధం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో గంజి భద్రయ్య మెమోరియల్ హైస్కూల్ సమీపంలో గడ్డి వాము దగ్ధమైంది. ముండ్లపాడు గ్రామంలోని మండ్ల రంగస్వామికి చెందిన గడ్డి వాముకు నిప్పంటుకొని కాలిపోయింది. కాలుతున్న గడ్డి వామును చూసిన స్థానికులు అగ్ని మాపాక శాఖకు సమాచారం ఇవ్వగా, గిద్దలూరు ఫైర్ సర్వీస్ వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. సంఘటకు సంబందించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## మోటార్ సైకిల్‌ని ఢీ కొట్టిన ఆటో

### - ఒకరికి గాయలు

దర్శి, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్‌ను ఆటో ఢీకొట్టిన సంఘటనలో ఒకరికి గాయలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బొద్దికూరపాడుకు చెందిన యరజర్ల నవీన్ తన సొంత పనిపై దర్శికి ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. పని చూసుకొని తిరిగి వచ్చు చుండగా దర్శి ఎస్‌సి కాలనీ సమీపంలో ఆటో ఢీ కొట్టింది. ఈ ఘటనలో నవీన్ మొహంపై గాయలు అయ్యాయి. 108 సిబ్బంది పైలట్ నరేష్ బాబు, ఈ.యం.టి గౌస్ బాషా క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## హలో మాదిగ ఛలో అద్దంకి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గం నుండి హలో మాదిగ ఛలో అద్దంకి కార్యక్రమానికి సిఎస్ పురం వెలిగండ్ల కనిగిరి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో జేపీ రాజ్ మాదిగ, కనిగిరి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయ కులు, వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ, సి.ఎస్.పురం మండల అధ్యక్షులు వేమవరపు ఎలిషా ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అద్దంకికి బయలుదేరడం జరిగినది. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా రాబోతున్నారు కనుక అన్ని గ్రామాల నుంచి బయల్దేరి వెళ్ళటం చాలా సంతోషకరమైన విషయం వారికి మందకృష్ణ మాదిగ తరఫున ఉద్యమాభివందనాలు తెలియజేసుకుంటున్నామని అని వారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్ని బండ్లను కనిగిరి నియోజకవర్గ సర్పంచుల అధ్యక్షులు తాతపూడి సురేష్ బాబు జండా ఊపడం జరిగినది.



# సిఐటియు జిల్లా తరగతులను జయప్రదం చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: సిఐటియు ప్రకాశం జిల్లా శిక్షణ తరగతులు మార్కాపురం పట్టణంలో ఈనెల మార్చి 16,17 తేదీల్లో జరుగుతున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా శిక్షణ తరగతులు సంబంధించిన కరపత్రాన్ని సిఐటియు కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ హక్కుల కోసం నిరంతరం సిఐటియు పోరాడుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలను సిఐటియు విశాల ఐక్య పోరాటాల ద్వారా ప్రతిఘటిస్తుందని, హక్కుల కోసం పోరాడుతున్న వారికి సంఘీభావం తెలియజేస్తూ వారికి అండగా నిలబడుతుందని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షణ కోసం విశాల ఉద్యమాలు సిఐటియు నడుపుతుందని అన్నారు. స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని స్కీములకు నిధులు పెంచాలని సిఐటియు ఉద్యమం చేస్తుందని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేసి వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అనునిత్యం ఉద్యోగులు కార్మికుల కోసం పోరాడుతున్న సిఐటియుని ఆదరించాలని సిఐటియు నిర్వహణకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, పి.రుబెన్ మిడ్ డే మిల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గురునాథం, మండల నాయకులు జె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రతోనే అభివృద్ధి సాధ్యం

### - టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అని టిడిపి నాయకులు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని తూర్పు వీధి, నల్లమారెళ్ళ గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి,డీవి. మనోహర్, దర్శి రాము, గుంటుపల్లి నాగ మల్లేశ్వర రావు, గుత్తి మహేష్, మండ్ల మల్లికార్జున, షేక్ ఖాజా రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



## పిడిసిసి బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవం

### - చైర్మన్ ప్రసాద్ రెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ కార్యాలయాన్ని శనివారం నాడు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవమునకు ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా కేంద్ర బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ) చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని రైతులకు వ్యవసాయ సంబంధిత రుణాలు, ఇతర అనుబంధ సంఘాలకు రుణాల కొరకు ఈ బ్యాంకు ఎంతో కృషి చేస్తుందని కనుక వెనుకబడిన ప్రాంతాలలో సైతంతమ బ్యాంకు బ్రాంచ్లను ప్రారంభించి మారుమూల రైతులకు సేవలందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు ఈ సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. బ్యాంకు సీఈఓ కోటిరెడ్డి మాట్లాడుతూ బ్యాంకులో లాకర్లను సైతం ప్రారంభిస్తున్నట్టు అదేవిధంగా త్వరలో నెట్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు వెన్న కాశిరెడ్డి, డైరెక్టర్ బాలగురవయ్య, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హారిక, నాయకులు బట్ట సుధాకర్ రెడ్డి అంబటి వీరారెడ్డి గంట వెంకటరమణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఏజీఎం బాల కుమారి మేనేజర్ సుబ్బయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ సీఈఓ గురువారావు తదితరులు పాల్గొన్నారు.



## సుబ్బారావును పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ జి.సీ.సుబ్బారావు అనారోగ్యంతో ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌కు వెళ్లి జి.సీ సుబ్బారావును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అన్నా రాంబాబు వెంట పొదిలి మండలం వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నీటి సరఫరా లేక ఇక్కట్లలో జనం

### - సినిమాలు చూపిస్తున్న పాలక, ప్రతిపక్షాలు

### - ప్రేక్షక పాత్రలో ప్రజా సంఘాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరిలో గత 15 రోజులుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఆగిపోయింది. గత బిల్లులు రాకపోవడం, ఇకపై బిల్లులు వస్తాయన్న నమ్మకం లేకపోవడంతో నీటి సరఫరాను కాంట్రాక్టర్లు నిలిపివేశారు. తప్పనిసరి అయిన వారు ట్యాంకర్ నీటికి 400 రూపాయలు చెల్లిస్తున్నారు. సాధారణ జనం గోడు వినే నాధుడే కరువయ్యారు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది. బోర్లలో నీటిమట్టం పడిపోయింది. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పై ఆధారపడిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికార,ప్రతిపక్ష పార్టీలు వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అవసరమైన వ్యూహాల్లో మునిగిపోయారు. క్షేత్రస్థాయి ప్రజలను కలిసి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ చేపట్టడం తమ బాధ్యతని ప్రజాసంఘాలు గుర్తించకపోవడం దారుణం. ప్రతిపక్షం రాజధాని సినిమాను, అధికారపక్షం వ్యూహం సినిమాను థియేటర్లలో ఉచితంగా ప్రదర్శించి ప్రజలకు వినోదం పంచుతున్నాయి.మునిసిపాలిటీ పాలకవర్గం మొక్కుబడి సమావేశం నిర్వహిస్తుంది తప్ప, నీటి ఎద్దడి సమస్యను తమ అజెండాలో చేర్చి చర్చించకపోవడం, పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోకపోవడం బాధ్యత రాహిత్యం.తక్షణమే కనిగిరి టౌన్ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుతున్నారు.



## వికలాంగునికి మూడు చక్రాల వాహనం అందచేత

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి సహకారంతో నందు క్యాంప్ కార్యాలయం నందు ఒకరికి వికలాంగుడికి బ్యాటరీ సైకిల్‌ను గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు యువ నాయకులు కృష్ణచైతన్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జడ్పిటిసి నారు బాపన రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట రంగారెడ్డి, కొల్లగోట్ల శివారెడ్డి, నూనె శివారెడ్డి పుల్లారెడ్డి రవి చంద్రారెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, సర్పంచ్ రమణయ్య, బట్టగిరి వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని కలసిన వైకాపా ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని వైకాపా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి,ఎంపి విజయసాయిరెడ్డి కలిశారు. ఇటీవల ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ని కలసి తాను నెల్లూరు ఎంపిగా టిడిపి నుంచి పోటీ చేస్తున్నానని తనకు మద్దతు తెలపాలని మహీధర్‌రెడ్డిని కోరారు. ఈ క్రమంలోవైకాపా ఎంపిగా ఉన్న విజయసాయిరెడ్డి మహీధర్‌రెడ్డిని కలిసి మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మద్దతు కోరడం రాజకీయపార్టీలకు సహజమని ఇది ఎంతో కాలంగా వస్తున్న ఆనవాయితీ అని పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి వెంట మంత్రికాకాని గోవర్థన్‌రెడ్డి, ఎంపి బీదా మస్తాన్, వైకాపా కందుకూరు ఇన్‌చార్జ్ బుర్రా మధుసూధన్‌యాదవ్ తదితరులు ఉన్నారు.





## పేదలకు సొంత ఆస్తిని కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే

### -ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: పేదలకు సొంత ఆస్తిని కల్పించడం ఒక్క జగన్ కే సాధ్యం అని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వాటిని రిజిస్ట్రేషన్లు చేయించడం బృహత్తర కార్యక్రమం అని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. కందుకూరు పట్టణంలోని అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదగా రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున మహిళలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడం ఒక చరిత్ర అని తెలిపారు. దేశంలోనే కనీ విని ఎరుగని రీతిలో మహిళామణులకు సీఎం జగన్ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే మానుగుంట కొనియాడారు. అసైన్డ్ స్థలాలకు హక్కు కల్పించడం సామాన్యమైన విషయం కాదని పేదలకు సొంత ఆస్తిని కల్పించడం సీఎం జగన్ కి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. కార్యక్రమంలో కమీషనర్ కృష్ణారెడ్డి, ఎంపిడిఓ ప్రమీల తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని రైతు బజారు వద్దనూతనంగానిర్మించిన మున్సిపల్ షాపింగ్ రూములను ఎమ్మెల్యేప్రారంభించారు.

## బుర్రాను కలిసిన లింగసముద్రం ఎంపిపి, వైకాపా కన్వీనర్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్‌ను పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో లింగసముద్రం ఎంపిపి పెన్నా కిష్ణయ్య, వైకాపా మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుర్రా వైకాపా కందుకూరులో గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు.



## కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండపి, మేజర్‌న్యూస్: కొండపి రైతు భరోసా కేంద్రంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని శనివారం వ్యవసాయ అధికారి విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కందులు విక్రయించాలనుకునే రైతులు వారి పరిధిలోని ఆర్బికేల్లో విఏఏలకు సమాచారం ఇవ్వాలన్నారు. అంతర్జాలం నిర్ణయించిన ధర ప్రకారం రైతుల వద్ద నుంచి పిఏసీఏస్‌ల ద్వారా కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

## పంట నమోదు జాబితా ప్రదర్శన

దొనకొండ, మేజర్‌న్యూస్: రబి సాగులో పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాను వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో జాబితా ప్రదర్శనను తనిఖీ చేశారు రైతులు జాబితాలో తమ పేర్లను తనిఖీ చేసుకొని ఏమైనా సమస్యలు ఉంటే 5వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారికి వ్రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. అనంతరం రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని వారు మాట్లాడుతూ కందులను కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో బహిరంగ మార్కెట్ ధరకే కొనుగోలు చేస్తారని కొనుగోలు చేసిన మూడు రోజులకే డబ్బులు చెల్లించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అధికారి ఎం.కృష్ణారెడ్డి, వాలంటీర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నెల్లూరు తరలివెళ్లిన తెలుగుతమ్ముళ్లు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలోరాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు ఆయన అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు కార్యక్రమానికి కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపినాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**చంద్రబాబును స్వాగతం పలికిన నాగేశ్వరరావు....**

నెల్లూరు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు

### - ఎన్నికల ప్రచార యాత్రలో ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

### - వైకాపా నాయకులు అడుగడుగునా అన్నాకు హారతులు పట్టిన మహిళామణులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త అన్నా రాంబాబు శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ముందుగా







మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులో గల నాగులపుట్ట శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలలో అన్నా రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి దైవ దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం అందుకొని ప్రారంభించారు, మున్సిపాలిటీ పరిధిలోని 14 బ్లాకుల్లోని చెన్నరాయునిపల్లి రోడ్డు, పూల సుబ్బయ్య కాలనీ రోడ్డు ప్రాంతాల్లో ప్రచార యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుండి పోటీ చేయమని ఆదేశించడం జరిగిందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్కాపురం నుండి పోటీ చేయడం జరుగుతుందన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతము కొనసాగుతున్న సంక్షేమ పథకాలు మరలా యధావిధిగా కొనసాగాలంటే మనందరం వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మనందరం ఐకమత్యంతో కలిసికట్టుగా వచ్చే ఎన్నికలలో జగనన్న చేసినటువంటి సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో అన్నా రాంబాబును గెలిపించుకుందామని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో 13 మరియు 14 బ్లాక్ లలో మహిళా మణులు హారతులతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, ఏ వన్ గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీబేగ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, పోరెడ్డి చెంచిరెడ్డి చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కేశవరావు, డాక్టర్ మక్బుల్ బాషా, రోజు లిడియా, పిఎల్‌పి యాదవ్, ముస్లిం సోదరులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నాను గెలిపించుకొనేందుకు సిద్ధం

పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నా వెంకట రాంబాబును గెలిపించుకొనేందుకు వైకాపా నాయకులు సిద్ధమయ్యారు.మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కొండాయపాలెం, మూగచింతల, అక్కచెరువు,మల్లవరం పంచాయతీల్లో వైకాపా మండల ఇన్‌చార్జులు ఎం తిరుపతరెడ్డి,బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైకాపా మండల నాయకులు అన్నాకు మద్దతుగా విస్తృతంగా పర్యటించారు.రానున్న ఎన్నికల్లో అందరూ ఐక్యంగా పనిచేసి మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నాను గెలిపించుకుందామని కోరారు.



## రాబోయేది తెలుగుదేశం పార్టీ - డాక్టర్ ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గొల్లపల్లి పంచాయితీలో కనిగిరి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పెద్ద గొల్లపల్లి గ్రామంలో



కార్యకర్తలను కలిసి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయు శంఖరావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సైకిల్ గుర్తుకు ఓటు వేయమని కార్యకర్తలను కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, పెద్ద గొల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పోతులూరి వీరాచారి, గాయం రామిరెడ్డి, పెద్ద గొల్లపల్లి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కమీషనర్ రంగారావును కలిసిన దేవకీ

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్ టివి రంగారావును కనిగిరి షిరిడీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కనిగిరి స్వర్గధామం అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించారు. కనిగిరి స్వర్గధామం (హిందూ స్మశాన వాటిక) నందు జరుగుచున్న అభివృద్ధి పనులను సందర్శించి. మున్సిపాలిటీ నుండి తమ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. కమిషనర్ తప్పనిసరిగా మా మున్సిపాలిటీ నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ప్రసాద్ ఉన్నారు.



## పోలియో చుక్కల కార్యక్రమం

### - తప్పనిసరిగా పిల్లలకు వేయించండి

### - అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షరీఫ్ వెల్లడి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం వేయించే విషయంలో మర్చిపోకుండా వేయించాలని డెమోక్రసీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ మండలంలో జరుగుమల్లి కామేపల్లి రెండు ప్రాథమిక కేంద్రాల్లో ఉన్నాయని ఆయా కేంద్రాల్లో బూతులు ఏర్పాటు చేసినట్లు కావున పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించే విషయంలో అశ్రద్ధ చేయకుండా పిల్లలకు చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదివారం కామేపల్లి పోలేరమ్మ ఆలయం సమీపంలో కూడా పల్స్ పోలియో కేంద్రం అక్కడ నిర్వహిస్తున్నట్టు షరీఫ్ పేర్కొన్నారు.



## వివేకా హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరగాలి: ముత్తుముల



గిద్దలూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానందరెడ్డిని జగన్ ముఠానే హతమార్చి, గొడ్డలి పోటుతోనే బాబాయి చని పోయారు అని జగన్ రెడ్డి అంత ఖచ్చితంగా ఎలా చెప్పారు, సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు. బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటి, వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసు, మరిదాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారు? జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది? తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారు, హైప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారు. నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారు. కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలి. సునీతమ్మ న్యాయపోరాటానికి 5కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలి. మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలి అని అశోక్ రెడ్డి అన్నారు.

## టిడిపి గెలుపు తథ్యం రెట్టింపు ఉత్సహంతో ప్రతి ఒక్కరు పనిచేయండి:వేగేశన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగు దేశం మీ మాటే - నా బాట, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయ కులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు.భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వేగేశన నరేంద్ర వర్మ వివరించారు. ఈ సంధర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం అని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని అన్నారు. మీ బిడ్డగా నన్ను భావించి రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్న నన్ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశంపార్టీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరగాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలని, తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్‌రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలని ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూకసాని మాట్లాడుతూ బాబాయిని చంపిన అబ్బాయిని ముఖ్యమంత్రి ఎందుకు వెనకేసుకొస్తున్నాడో చెప్పాలి. గొడ్డలిపోటుతోనే బాబాయ్ చనిపోయారని జగన్మోహన్ రెడ్డి అంత ఖచ్చితంగా ఎలా చెప్పారు. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చింది. సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు. బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటి? వివేకా ఎలా చనిపోయారో జగన్‌కి తెలుసు, మరి దాన్ని ఎందుకు దాచాలను కుంటున్నారు. జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది? తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ ఎందుకు అడ్డుపడ్డారు. తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలి. జగన్ రెడ్డి ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలి. ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలి.

ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్‌కు కనీస అర్హత కూడా లేదు. ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్క చెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారు. వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదు. కావున సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలి. మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

# 8న 'శంఖారావం' సభను విజయవంతం చేయాలి

### టిడిపి, జనసేన శ్రేణులు తరలిరావాలి

### కూటమి అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం కావాలి

### శాసన సభ్యులు స్వామి, దామచర్ల సత్య పిలుపు





టంగుటూరు, మేజర్‌న్యూస్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళ రథసారథి చేపట్టిన శంఖారావం సభను విజయవంతం చేయాలని కొండపి శాసనసభ్యులు డా. డోల బాల వీరాంజ నేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. ఒంగోలు హైవేపై ఉన్న ఐవోసీ ఎదురుగా ఉన్న దామచర్ల వారి కంపెనీలో శనివారం ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే స్వామి ఈ నెల 8న కొండపి నియోజకవర్గ పరిధిలో జరగనున్న శంఖారావం సభ విజయవంతానికి టీడీపీ, జేనసేన నేతలు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నారా లోకేష్ విరామం లేకుండా రాష్ట్రం అంతా సుడిగాలి పర్యటనలు చేస్తూ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారని, అలానే చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమంతో రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపుతున్నారని తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో టీడీపీ జేనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయన్నారు. ఎక్కడ చూసినా టీడీపీ జనసేన కూటమి గురించి ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందన్నారు. భవితారాల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ మోసకారి మాటాలు నమ్మి యువత మోసపోయారన్నారు. టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు యువగల నిధి ద్వారా నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయలు టీడీపీ జనసేన ప్రభుత్వం అందిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సత్య నాయకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములుతో పాటు ఆరు మండలాల టీడీపీ జనసేన అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

### మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు యాజమాన్యాలకు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యలు మందస్తు జాగ్రత్త లు తీసుకోవాలి, మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎస్పీ ఎం.కిషోర్‌బాబు హెచ్చరించారు. ఒంగోలు డిఎస్పీ కార్యాలయంలో ప్రైవేటు బస్సు ట్రావెల్స్ యజమా న్యంతో సమావేశం నిర్వహించారు. మీటింగు డిఎస్పి ఎం. కిషోర్ బాబు నిర్వహించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బస్‌లో మందు, గంజాయి, మరణాయుధాలు, మత్తు పదార్థాలు, డబ్బులు బస్సుల ద్వారా రవాణా చేస్తూ బట్ట చేయటం పట్టుబడితే బస్సులను సీజ్ చేసి యజమానిపై చట్ట పర మైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. బస్సు సిబ్బంది లైసెన్సు కలిగి ఉండాలని, మత్తు పదార్థాలు సేవించి ఉన్నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందని పట్టణంలో బస్సులో పాయింట్లలో టైం ప్రకారంగా ఉంచాలని ట్రాఫిక్ అంతరాయం కల్గించవద్దని సూచించారు.

# కష్టపడి పని చేయండి

### ఇంటింటికి పర్యటించి 'సూపర్ సిక్స్' పథకాలను వివరించండి

### నియోజకవర్గ స్థాయి నేతలకు దామచర్ల జనార్ధన్ దిశా నిర్ధేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్నాయి, కష్టపడి పని చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీకార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో ఒంగోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు దామచర్ల దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే 45 రోజులు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, ఒంగోలు అభివృద్ధి కోసం మీరందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్క బూత్ ఇంచార్జి కూడా మీ బూత్ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి బాబు వస్తే చేయబోవు సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలందరకి వివరించాలన్నారు. వారికి క్యాలెండర్లు అందజేసి వారికి వివరించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, పి. వెంకటేశ్వరెడ్డ్, జంపాణి రామచంద్ర గౌడ్, పోలవరపు వెంకట రామయ్య, పల్లపోతు వెంకటేశ్వర్లు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇంచార్జిలు పాల్గొన్నారు.





# ఘనంగా సమరసింహారెడ్డి సిల్వర్ జూబ్లీ

## –ముఖ్య అతిథిగా ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: గోల్డెన్ స్టార్ యువరత్న నందమూరి బాలకృష్ణ నటించిన సమరసింహారెడ్డి సిల్వర్ జూబ్లీ వేడుకను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్థానిక థియేటర్‌లో శనివారం సమరసింహారెడ్డి బెనిఫిట్ షో నిర్వహించగా అభిమానులు ముఖ్య అతిథిగా ఎంఎం కొండయ్యను ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ 1999 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్‌ను కొట్టిన సమరసింహారెడ్డి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకను నిర్వహిస్తున్నాం అని అన్నారు. అనంతరం నందమూరి బాలకృష్ణ అభిమానులు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎం కొండయ్య ఘనంగా సన్మానించి, కేక్‌ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ టౌన్ వైడ్ ఫ్యాన్సు ప్రేమ్‌కుమార్, తుమ్మ సభాన్‌రెడ్డి, షేక్ కాలేషా, షేక్ షరీఫ్, నూతికట్టు పూర్ణ, దామర్ల శ్రీను, షేక్ మొహిద్దీన్, అక్కల ఆంజ నేయులు, కౌతారపు జనార్ధనరావు, వంకా హరికృష్ణ, గజవల్లి శ్రీనివాసరావు, పులిపాటి శేఖర్, కొమ్మనబోయిన రజని, కర్పూరపు సుబ్బలక్ష్మి, అలపన రమణమ్మ,పృధ్వి సాంబ శివరావు, వెంగళ భరత్, కావూరి శివారెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# టీడీపీ రేసులో తిరువీధుల శ్రీనివాస్

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రేసులో మరో నాయకుడు అయిన తిరువీధుల శ్రీనివాస్ పేరు తెరమీదకు వచ్చింది. రోజు రోజుకు చీరాల నియోజకవర్గ అసెంబ్లీ టికెట్టు విషయంలో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం ఇంచార్జిగా కొనసాగుతున్న ఎంఎం కొండయ్యతో పాటు మునగపాటి బాబు, సజ్జ హేమలత, మాజి మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, మాజి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, చాట్రాస్ రాజేష్‌తో పాటు ఇనేక పేర్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తెరపైకి తిరువీధుల శ్రీనివాస్ పేరు తెరపైకి వచ్చింది. బీసీ నియోజకవర్గ మైన చీరాలలో చేనేతలకు టికెట్టు కేటాయించినట్లు సమాచారం అయితే గత వారం రోజులుగా చేనేత వర్గానికి చెందిన ప్రముఖ వ్యాపారి తిరువీధుల శ్రీనివాస్ పేరు తెరపైకి వచ్చింది. చేనేత వర్గానికి చెందిన వ్యక్తికావడం, ఆర్ధిక బలం, అంగ బలం పుష్కలంగా ఉండడంతో పార్టీ అధిష్టానం అసెంబ్లీ సీటు తిరువీధుల శ్రీనివాస్ అప్పగించేందుకు సిద్ధమైతున్నట్లు ప్రచారమైతే జోరుగా సాగుతుంది. ఏది ఏమైనా చీరాల అసెంబ్లీ టిక్కెట్టు చేనేత వర్గాలకు అప్పగిస్తేనే పార్టీ క్యాడర్ బలపడుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు, టిడిపి అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# నిబంధనలు పాటిస్తే ప్రమాదాలుండవు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వాహన చోధకులు నిబంధనలు తప్పక పాటిస్తే ప్రమాదాలు అనేవి జరగవని ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్ సూచించారు. స్థానిక పిట్టువారిపాలెం కూడలి వద్ద శనివారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నో ఎక్సిడెంట్ డేను సిబ్బందితో కలిసి ఎస్సై శివకుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ వాహన చోదకులకు పలు సూచనలు, సలహాలు అందజేసి, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈపూరుపాలెం పోలీసులు, వాహన చోదకులు తదితరులున్నారు.



# కరణం బలరాం రికార్డుల తనిఖీ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి పంచాయితీ రికార్డులను ఆకస్మికంగా పరిశీలించారు. స్థానిక రామకృష్ణాపురం పంచాయితీని కరణం బలరాం అధికారులు, నాయకులతో కలిసి శనివారం ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, పంచాయితీ అధికారు లకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకుని, వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డీఈ శేషయ్య, ఆసాది అంకాల రెడ్డి, దివి జయరావు, పృధ్వి ధనుంజయ్, పంచాయితీ సిబ్బంది తదితరులున్నారు.



# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

## - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ,స్వచ్చంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రమైన కనిగిరిలో పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పోలియో చుక్కలు వేయించండి, పోలియో రహిత ఆంధ్ర ప్రదేశ్ మన ధ్యేయం, పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోను తరిమేద్దాం, నిండు జీవితానికి రెండు చుక్కలు, అనే నినాదాలతో కనిగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదీ నుంచి మూడు రోజులపాటు ప్రభుత్వం పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించేందుకు క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్స్, వాలంటీర్లు, పూర్తిస్థాయిలో దృష్టి సారించి విజయవంతం చేయాలని కోరారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ సృజన మొదటిరోజునే 90శాతం



లక్ష్యాన్ని పూర్తి చేయాలని, అలాగే పట్టణాలు, గ్రామాలకు దూరంగా ఉన్న ఇండ్లలోని పిల్లలకు, ఇంకా ఎవరైనా పిల్లలు మిగిలి ఉంటే వారికి 4,5 వ తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ పోలియో చుక్కలు వేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వి.పి కమ్యూనిటీ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, వైద్యులు డాక్టర్ ప్రియార్ష నందా,డాక్టర్ ఫణి,ఎస్ బి సి సి జిల్లా సభ్యులు,కైలాస్ సత్యార్ధి చిల్డ్రన్ ఫౌండేషన్ సార్ఫ్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,హెల్త్ సూపర్‌వైజర్లు,ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐ నాగరాజుని కలసిన వైకాపా నాయకులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు ఎస్ఐగా బాధ్యత లు చేపట్టిన యు.నాగ రాజుని మండల వైకాపా నాయకులు మర్యాద పూర్వ కంగా కలిశారు. మండల వైకాపా కన్వినర్ బిజ్జం సుబ్బారెడ్డి, ఇంద్ర సేన రెడ్డి, ఊళ్ల గళ్ళు సర్పంచ్ జనమాల పిచ్చయ్య, మాజీ సర్పంచ్ అప్పి రెడ్డి, బిక్షాలు రెడ్డి, మేడగం రమణ రెడ్డి తదితరులు కలిశారు. అనంతరం పుష్ప గుచ్చం అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో నేడు జరగనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ బాలాజీ అశోక్ తెలిపారు. మండలంలోని 18 గ్రామాలలోని 6414 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయుటకు లక్ష్యంగా 51, పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించుటకు4, బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. సోమ, మంగళవారం రెండు రోజులు ఇంటింటికి తిరిగి మొదటి రోజు పల్స్ పోలియో చుక్కలు వేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అప్పుడే పుట్టిన శిశువు తో పాటు 5 సంవత్సరముల వయసు గల చిన్నారులకు తమ తల్లిదండ్రులు తమ బిడ్డలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన తెలిపారు. మండలంలోని చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకొని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ బాలాజీ అశోక్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు

## - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: రానున్న వేసవిలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం పట్టణంలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పట్టణంలోని ప్రజలు తమ అవసరాలు నిమిత్తం నీటినీ కొనుగోలు చేయకుండా నీటి సరఫరా కు శాశ్విత పరిష్కారం చూపడం జరుగు తుం దన్నారు. మున్సిపల్ కమీషనర్ టీవి రంగారావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సకాలంలో చెత్తా చెదారాలు తీసివేసి వార్డును శుభ్ర పరిస్తే ఆరోగ్య సమస్యలు లేకుండా దోమలు భారీనా పడకుండా ఆరోగ్య వంతులుగా ఉంటారని అన్నారు. చెత్తా చెదారాలను రహదారులపై వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పసుపులేటి దీప, మున్సిపల్ ఏఈ కోటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, సచివాలయం సిబ్బంది ప్రసాద్ రెడ్డి, ర్రెడ్డి, మన్సూర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం

## –శాసన సభ్యుడు కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: కాలనీలలో నివాసముంటున్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని జాండ్రపేట పంచాయితీ పరిధజలో మరమ్మత్తులకు గురైన రోడ్లను కరణం బలరాం శనివారం అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీకాలనీలో నివాసముంటున్న ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డీఈ శేషయ్య, ఆసాది అంకాలరెడ్డి, పృద్ధి ధనుంజయ్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# సీనియర్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

టంగుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కళాశాల నందు శనివారం జరిగిన సీనియర్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్, పరీక్షల నిర్వహణ అధికారి నారాయణరావు తెలిపారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులలో మొత్తం 140 మంది విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా అందులో ఏడు మంది పరీక్షలకు గైర్హాజరు కాగా 133 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. శనివారం జరిగిన సీనియర్ ఇంటర్ పబ్లిక్ పరీక్షల కేంద్రాలను స్క్వాడ్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి నారాయణరావు తెలిపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్సై ఏ, నాగేశ్వరరావు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తన సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. పరీక్షా కేంద్రం చుట్టుప్రక్కల ఎవరూ లేకుండా చుట్టుపక్కల ఎవరూ లేకుండా చూడాలని, బయట వ్యక్తులను పరీక్షా కేంద్రాల వద్ద ఎవరు సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని మంచి వాతావరణం కల్పించాలని ఎస్సై నాగేశ్వరరావు తన సిబ్బందికి ఆదేశాలిచ్చారు.



# మృతుడు పాపయ్యకు మంత్రి మేరుగు నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు తేళ్ళ.వీరభద్రయ్య తండ్రి తేళ్ల పాపయ్య మృతి చెందారు. విషయం తెలిసికొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున శనివారం మృతుని నివాసం వద్ద పాపయ్య మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, ఎంపిపి బుడంగుంట విజయ, వైసీపీ నాయకులు నూకతోటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే టిడిపికి ఓటేయండి

- రాష్ట్ర నాయకులు బ్రహ్మం గౌడ్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గాయం వారి పల్లి పంచాయతీలో శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాట్ నమోదు చేస్తున్న స్టేట్ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలో పనిచేసిన రాజీలేని నాయకుడు మన జాతీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారులను నిద్రపోకుండా ఆయన నిద్రపోకుండా రాజీ లేని పాలనను కొనసాగించి అభివృద్ధి పదం వైపు నడిపించిన మహా నాయకుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసి ఎంతోమందికి ఇతర దేశాల్లో వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించిన మన చంద్రబాబు నాయుడుని మరొకసారి ముఖ్యమంత్రి చేయాలని అలాగే కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే మన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్, మాజీ సర్పంచ్ మేకల పోలయ్యా, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగాధర్, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలకు 78మంది విద్యార్థులు హాజరు

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు స్థానిక కస్తూర్భాగాంధీ విద్యాలయం కేంద్రంలో శనివారం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం 86మంది విద్యార్థులకు గాను 78మంది విద్యార్థులు హాజరు అయినట్లు పరీక్షల ఛీఫ్ సూపరిండెంట్ నాగభూషణం, డిపార్ట్మెంటల్ అధికారి మురళి తెలిపారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానిక పోలీసులు అన్నిచర్యలు తీసుకుని పర్యవేక్షించారు.

## ఆర్థిక సాయం చేసిన వేగేశన



మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, కర్లపాలెం గౌడపాలెంకు చెందిన కాటూరి వెంకటేశ్వర్లు గారి ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరుగగా బాధితుని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాత నందాయపాలెంలో....**



కర్లపాలెం మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, పాత నందాయపాలెం కు చెందిన కోకి వీరారెడ్డి, పిట్టు గోపి రెడ్డి గార్ల రెండు ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరుగగా బాధితులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సూపర్ సిక్స్ పధకాల కరపత్రాలు పంపిణీ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలోని టిడిపి అధిష్ఠానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ప్రతిఓటు తెలుగుదేశంకు వేయించడానికి నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. శనివారం మండలంలోని చెన్నపునాయనిపల్లె, అంబవరం, ఏ.కొత్తపల్లి తదితర గ్రామాల్లో సూపర్ సిక్స్ కరపత్రాలు ప్రజలకు అందించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నాయకులు ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వివరించి రాష్ట్రంలో రాష్ట్రప్రజల సంక్షేమానికి తెలుగుదేశం సూపర్ సిక్స్ పధకాలు ప్రకటించి అధికారం చేపట్టిన వెంటనే అమలు చేస్తారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి తెలుగుదేశం జనసేన ఉమ్మడిప్రభుత్వం ఆవశ్యకతను వివరించి టిడిపి సూపర్ సిక్స్ పధకాలైన ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం కింద కుటుంబంలో చదువుతున్న ప్రతివిద్యార్థికి సంవత్సరానికి పదిహేనువేల రూపాయలు, ప్రతిరైతుకు అన్నదాత పథకం కింద సంవత్సరానికి ఇరవైవేల రూపాయలు, పద్దెనిమిది సంవత్సరాల నుండి యాభై తొమ్మిది సంవత్సరాల ప్రతిమహిళకు సంవత్సరానికి పద్దెని మిదివేల రూపాయలు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల మూడువేల రూపా యలు నిరుద్యోగభృతి కింద ఇవ్వను న్నట్లు వివరించి ప్రజలు రామరాజ్య స్థాపనకు చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడా నికి ప్రతి ఒక్కరూ మద్దతిచ్చి అండగా నిలబడి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగ య్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి. మాలకొండ య్య, పోకల మాల్యాద్రి, గుంటిమ డుగు వెంకటరామరాజు,యం. వి.నరస రాజు, ఏ.రామకృష్ణంరాజు,వి.తిరపతయ్య, వెంకటనారాయణ, యం.వెం కట రాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నపేటలో గడప గడపకు మన ప్రభుత్వం





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం రామన్నపేట గ్రామ సచివాలయం-1,2 పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులతో నేరుగా కలిసి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకు పోతున్నారని ఆయనకు అందరం అండగా ఉండి రాబోవు ఎన్నిలలో సపోర్ట్ చేయడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్,పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు,జేసీఎస్ మండల ఇంచార్జీ లేళ్ల శ్రీధర్,జిల్లా కార్యదర్శి రొండా భరత్, యువత అధ్యక్షులు ఆవుల అశోక్, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు సీత మహాలక్ష్మి,ఉపాధ్యక్షులు అందే కృష్ణ, జంగిలి రామారావు, కట్టా గంగయ్య, కర్ణ లక్షరావు, వేటగిరి సంజీవరావు, పృధ్వి చంద్ర మోహన్, సాధు రాఘవ, షేక్ ఖాదర్, నర్మద ప్రశాంతి, పొట్లూరి మహా లక్ష్మయ్య, గౌరవబత్తిన ప్రశాంతి, దంతం హనుమంతు, కర్ణ ప్రసాద్, గౌరవబత్తిన రవి, బండికళ్ళ నరేష్, జమ్మి ప్రసాద్ రెడ్డి, షేక్ అజిజుల్లా, బుర్ల శివ, షేక్ హౌలీ, లేళ్ల భాస్కర రావు, కోటి స్వామిగుప్తా, షేక్ సాలేహ, మురళి, బుద్ధి రవి, ఏఓ కాశీ విశ్వనాథ్, ఏపీఎం శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా చేపట్టాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల మూడో తేదీ నుంచి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేపట్టాలని కామేపల్లి వైద్యాధికారి జి.రేష్మి పేర్కొన్నారు. శనివారం కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య ఆశ కార్యకర్తలతో కలిసి తొలుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జి.రేష్మి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్ పోలియో రెండు చెక్కలు తప్పనిసరిగా పిల్లల తల్లిదండ్రులు వేయించాలని అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య ఆశ కార్యకర్తలపై ఉందన్నారు కామేపల్లి పీహెచ్సీ పరిధిలో కేటాయించిన బూతుల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే ఉదయం ఏడు గంటల నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం కు పిల్లల తల్లిదండ్రులు ఎటువంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదని తప్పనిసరిగా ఐదు సంవత్సరాలు ఒక చిన్నారులకు పోలియో రెండు చెక్కులు తప్పనిసరిగా వేయించాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులపై ఉందని ఆమె తెలిపారు.

## రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డ్రమ్ములు,పరదాలు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం కోనేటిపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న భట్టిప్రోలు మండల పరిధిలోని ఎస్సీ రైతులకు శనివారం నాడు,200 లీటర్ల డ్రమ్ము ఒకటి,100 లీటర్ల డ్రమ్ ఒకటి,రెండు పరదాలు మండలం మొత్తం మీద 177 మంది రైతులకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పానుగంటి సాంబశివరావు ఇంటి నుండి చింతమోటు గ్రామానికి చెందిన ఐ సి ఆర్ పి సంధులు సుశీల కు ఆవును ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిపిఎం వాణిశ్రీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు చింతమోటు లోని ఎన్ పి ఎం షాపుకు ఉచితంగా ఆవును ఇప్పించటం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఏ,బివి శ్రీనివాసరావు,ఎం టి బాల పాప,ఎల్ వన్ ఝాన్సీ,శివ నాగేశ్వరమ్మ,ఐ సి ఆర్ పి సుశీల, పానుగంటి సాంబశివరావు, ప్రకృతి వ్యవసాయ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం: మండల ఉపాధ్యక్షులు దుంప



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పేద ప్రజల కోసం వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తప్ప దోపిడి రాజ్యం కోసం కాదని జరుగుమల్లి మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తనను కలిసిన విలేఖరుల ఆయన మాట్లాడుతూ ముందుగా ఈ మండలంకు మండల ఉపాధ్యక్షులుగా పదవికి సహకరించిన రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిములపు సురేష్ బాబుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇచ్చిన పదవులు ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని పార్టీ కోసం జండా పట్టాం పార్టీ కోసం పని చేస్తాం అంతే తప్ప పదవుల కోసం పార్టీకి రాలేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే ఈ ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత జరిగిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా గ్రామ వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించిన ఘనత ఇంతవరకు ఏ ప్రభుత్వం వల్ల ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదని మరోసారి గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు దక్కాలైతే మండలంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి ఆ కమిటీలు నిర్ణయించిన తర్వాత ఆ పథకాలు కమిటీ సంబంధించిన పచ్చ చొక్కాలికే అవి పరిమితమయ్యాయి తప్ప పేదలకు అందక పోవడంతో ప్రజలు విసిగి చెందిన 2019 సంవత్సరంలో తగిన గుణపాఠం చెప్పి వైసిపి అధికారం వచ్చే విధంగా ప్రజలు సహకరించాలని మరోసారి గుర్తు చేశారు అయితే ఇటువంటి ప్రభుత్వం ప్రజలకు ఆనందంతో ఈ ఐదేళ్ల పరిపాలన ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలే పేద ప్రజలు శ్రీరామరక్ష మన జగనన్న అంటూ ప్రజల్లో ఉత్సవం ఆనందంతో ఉన్నారని మరోసారి తెలిపారు మాకు జన్మభూమి కమిటీల పరిపాల మాకొద్దు మాకు జగనన్న పరిపాలన కావాలంటూ ప్రజలు ఉన్నారని మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ప్రజలు ఏ విధంగా వేసి ఓట్లు వేసి గెలిపించారు. మళ్లీ 2024 కూడా ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు గుంపు అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన తెలిపారు.